ANDHRA JYOTI, VIJAYAWADA, Regd. No. HVJ 37

**** Telephones : 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నండూరి రామమోహనరావు

"ఆంధ్రజ్యోతి" చందారేట్లు

దినపత్రిక ఏజెంటుద్వారా	రు. పై.	పోస్టుద్వారా రు. పై.
1 నెలకు	9-40	10-00
3 నెలలకు	28-20	30-00
6 నెలలకు	56-40	60-00
12 నెలలకు	112-80	120-00

సచిత్ర వార పత్రిక ఏజెంటుద్వారా	రు. పై	పోస్టుద్వారా రు. పై
3 నెలలకు	9-75	10-40
6 నెలలకు	19-50	20-80
12 నెలలకు	39-00	41-60

సంపుటి 18 సంచిక 133 | విజయవాడ, నవంబర్ 15 1977 మంగళవారం | 6 పేజీలు 30 పైసలు

కలకత్తా వారి నాణ్యమైన రేడియోలు
అజంతా రేడియోలు
సోల్ ఇండియా డిస్ట్రిబ్యూటర్స్:
విజయలక్ష్మి ఎలక్ట్రానిక్స్
పటాకులబజార్ విజయవాడ-2. ఫోన్: 62084

123540

ప్రజాస్వామ్య సంస్థల స్వేచ్ఛాపరిరక్షణ కృషిలో భాగంగానే నాల్గు వార్తా సంస్థల పునరుద్ధరణ

రాజ్యసభలో మంత్రి శ్రీ అద్వానీ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 14— దేశంలోని నాలుగు వార్తా సంస్థలు "స్వచ్ఛందంగా" సమాచార్‌గా పనిచేయడం కొనసాగడానికి ముందు పత్రికా పరిస్థితిని (1976 జనవరి 24 వ తేదీకి ముందు) పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం గైకొన్నట్టు రేడియో, సమాచార శాఖ మంత్రి శ్రీ ఎల్. కె. అద్వానీ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

సమాచార్‌ను రద్దుచేసి, తిరిగి నాల్గు వార్తా సంస్థలు నెలకొల్పే సమయంలో సమాచార్ ఉద్యోగులకు ప్రస్తుతం వస్తున్న వేతనాలను కాపాడడానికి ప్రభుత్వం తోడ్పడగలదని ఆయన అన్నారు.

సమాచార్‌గా ఏర్పడడానికి పనిచేసిన వార్తా సంస్థలు ఇవి: ప్రెస్‌ట్రస్టు ఆఫ్ ఇండియా, యునైటెడ్ న్యూస్‌ఆఫ్‌ఇండియా హిందుస్థాన్ సమాచార్, సమాచార్ భారతి.

ఉద్యోగులు సమాచార్‌లో పొందుతున్న వేతనాలను రోగడ పనిచేస్తున్న సంస్థలలో కొనసాగితే వచ్చే వేతనాలకు మధ్యగల తేడాను భర్తీచేయడానికి ఆరు సంవత్సరాల పాటు ప్రభుత్వం నాల్గు వార్తా సంస్థలకు "గ్రాంట్ ఇన్ ఎయిడ్" ఇస్తుందని మంత్రి వివరించారు

సమాచార్ అదనంగా సృష్టించిన ఉద్యోగులకు కాగల వ్యయాన్ని భరించడానికి కూడా ప్రభుత్వం సహాయం చేస్తుంది. నాలు వార్తా సంస్థల ఒకే సంస్థగా సంలీనం కావడంవల్ల కొన్ని మార్పులు జరిగివుండాయి. అందువల్ల ఈ నాల్గు సంస్థలు కొత్తగా తమ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి వాటికి "వాన్-రికరింగ్" గ్రాంటు ఇచ్చే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలించగలదని శ్రీ అద్వానీ తెలియజేశారు.

ప్రజాస్వామ్య సంస్థలన్నీ స్వేచ్ఛగా పనిచేసేటట్టు చూడాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్యంతోనే తాము చర్యలు గైకొంటున్నామని శ్రీ అద్వానీ వివరించారు

ప్రభుత్వం నిర్ణయం పత్రికా స్వాతంత్ర్యాన్ని పటిష్ఠం చేయగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు

భవిష్యత్తులో వార్తా సంస్థల స్వరూప స్వభావాలకు సంబంధించిన అన్ని అంశాల గురించి ప్రభుత్వం పరిశీలించినదని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో ప్రభుత్వం నియమించిన చిన్న నిపుణుల సంఘం విపారసులను, ఆ విపారసులపై ప్రజాభిప్రాయాన్ని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొన్నట్టు మంత్రి తెలియచేశారు.

ఇంతకుముందు పుట్టిన ప్రభుత్వం సమాచార్ ఏర్పాటుకు తొందరపడ మేగకుండా సమాచార్ విధాన నిర్ణయాలలో కూడా మేనేజింగ్ కమిటీని నియోగించేదని కూడా ఆయన చెప్పారు

"ఆనిధంగా చూస్తే "సమాచార్ ఆత్యయిక పరిస్థితిలో ఉత్పన్నమైనది. ఆత్యయిక స్థితికి ప్రతీక కూడా" అని శ్రీ అద్వానీ వర్ణించారు.

ఆత్యయికస్థితిఅమలులో వున్న కాలంలో అప్పటి ప్రభుత్వపు చిత్తభ్రమవల్ల జరిగిన తప్పిదాన్ని పరిదిద్దడం ఇప్పటి ప్రభుత్వం తన కర్తవ్యంగా పరిగణించింది అయన అన్నారు ఆత్యయికస్థితి కాలంలో తమ అభీష్టానికి వ్యతిరేకంగా ఒత్తిడికి లోబడి వార్తా సంస్థలు ఒక వార్తా సంస్థగా సంలీనమైనాయని ఆ సంస్థలు లోగడవలె స్వతంత్ర సంస్థలుగా వ్యవహరించడానికి అనుమతించాలని శ్రీ అద్వానీ పేర్కొన్నారు.

ఆ తర్వాత ఆ వార్తాసంస్థలు కావాలనుకుంటే సన్నిహితం కావచ్చునని మంత్రి పేర్కొన్నారు

ఈ అంశంపై చర్చ జరగాలన్న సభ్యుల కోర్కెకు మంత్రి సమ్మతి తెలిపారు.

కాంగ్రెసు సభ్యుని నిరసన

సమాచార్‌ను రద్దుచేసి, తిరిగి నాల్గు వార్తా సంస్థల ఏర్పాటుకు అనుమతించాలన్న ప్రభుత్వ నిర్ణయంవల్ల కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్. జిజ్జి శ్రీ దాబె నిరసన తెలిపారు.

కాంగ్రెసు సభ్యులు శ్రీ హెచ్ డి మాలవీయ, శ్రీ విరల్‌గాడ్గిల్, శ్రీ ప్రకాశ్ వీర్‌శాస్త్రి వి పి. ఐ. సభ్యుడు శ్రీ జగ్జిత్ సింగ్ ఆనందలు ఈ సమస్యపై చర్చ జరగాలని కోరారు.

జనతా సభ్యులు శ్రీ రామ్‌లాల్ పరీఖ్ శ్రీ శ్యామలాలిగుప్తాలు హర్షం వెలిబుచ్చారు

న్యూఢిల్లీలో మొన్న జనతాపార్టీ కార్యవర్గ సమావేశం జరిగినప్పటి చిత్రం. ఇందులో (ఎడమ నుంచి కుడికి) శ్రీ జగ్‌జీవన్‌రామ్, శ్రీ లవోల్ మహాలా, ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్, పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్‌లను చూడవచ్చు.

88వ జయంతి సందర్భంగా నెహ్రూకు శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, నవంబర్ 14— రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి, మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తదితర ప్రముఖులు నేటి ఉదయం శాంతివనానికి వెళ్ళి జవహర్‌లాల్ నెహ్రూ 88 వ జయంతి సందర్భంగా ఆయన సమాధి వద్ద పూలదండలు వుంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనేక మతాలకు చెందిన పవిత్ర గ్రంథాల నుంచి సూక్తులు చదువుతున్నప్పుడు అక్కడకు వచ్చిన ప్రముఖులంతా గౌరవపురస్సరంగా తలలు వంచి తమ వినమ్రతతో అంజలి ఘటించారు. శ్రీ యు తు లు బ్రహ్మానందరెడ్డి, వై. బి. చవాన్‌లుకూడా శ్రద్ధాంజలిలో పాల్గొన్నారు.

నెహ్రూ పుట్టిన రోజును బాలల దినోత్సవంగా జరుపుకున్నారు.

న్యూఢిల్లీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ శ్రీ కేదార్‌నాథ్ సహానీ ఇక్కడ జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో బాలలు చిత్రించిన చిత్రాలున్న రెండు తపాలాబిళ్ళలను విడుదలచేశారు ఇందులో "పిల్లలు" అన్న చిత్రాన్ని నాలుగేళ్ళ వయస్సులో నికూర్ మోడీ అనేబాలుడు "స్నేహితులు" అన్న చిత్రాన్ని అషీస్‌రమణ్‌లాల్ ఏడేళ్ళ వయస్సులోనూ గీశారు. "సైకిల్‌రేస్" అనే చిత్రాన్ని అయిదేళ్ళ వయస్సు ఉన్నప్పుడు సుమన్ కొఠారీ తయారుచేశారు

భారత శిశు సంక్షేమ సంస్థ ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి హాజరు కావడానికి ఈ ముగ్గురు పిల్లలు కలకత్తా, అహమ్మదాబాద్‌ల నుంచి వచ్చారు. ఢిల్లీ పాఠశాలలకు చెందిన బాలలు పూలదండలు వేసి చిత్రకారులను సత్కరించారు. తంతి తపాలాశాఖ ఉద్యోగులు తపాలా బిళ్ళలున్న ఆల్బమ్‌లను బహూకరించారు. శ్రీ సహానీ బాలలను అభినందించారు.

నలుగురు మాజీ సభ్యుల మృతికి లోక్‌సభ సంతాపం

న్యూఢిల్లీ నవంబర్ 14—

లోక్‌సభ మాజీ సభ్యులు నలుగురి మృతికి సభ నేడు సంతాపం, తెలిపింది. జాతికి వారు చేసిన సేవలను సభ కొనియాడింది.

శ్రీయుతులు పి. జి కరుతిరుమన్, కె కె. నాయర్, కాజీ సయ్యద్ కరీముద్దీన్, భగవంతరావు మండ్లాయ్ మృతివట్ల సంతాప వాదకంగా సభ్యులు రెండు నిమిషాలు మౌనం వహించారు.

ఒక్కే ఆహార మండలం వుండడంపై కేరళ ప్రభుత్వ వ్యతిరేకతను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి పునరుద్ఘాటించినట్టు కొచ్చిన్ వార్త.

దేశంలో నిరక్షరాస్యత నిర్మూలనకు సమగ్రమైన వ్యూహ రచన

—లోక్‌సభలో మంత్రి డాక్టర్ చందర్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 14— నిరక్షరాస్యతను తొలగించడానికి సమగ్రమైన వ్యూహాన్ని రూపొందిస్తున్నట్టు విద్యామంత్రి శ్రీ పి. వి. చందర్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

శ్రీమతి అహల్యా రగ్నేకర్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఈ కార్యక్రమం అమలు జరపడానికి లభించిన నిధులు సమకూర్చగలమని ప్లానింగ్ కమిషన్ వాగ్దానం చేసినట్టు వెల్లడించారు.

ప్రభుత్వం ఈ పరికే పథకాన్ని విద్య కోసం నేషనల్ బోర్డు ఏర్పాటు చేసిందని, రాష్ట్రాల స్థాయిలో కూడా ఇటువంటి బోర్డులను ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరామని ఆయన వివరించారు

నిరక్షరాస్యతను నిర్మూలించడానికి జిల్లా స్థాయిలో కూడా అటువంటి బోర్డులు నెలకొల్పడం అవసరమని ఆయన పేర్కొన్నారు.

రానున్న అయిదేళ్ళలో 15, 35 సంవత్సరాల మధ్య వయస్సు గలవారిలో నిరక్షరాస్యతను తొలగించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు డాక్టర్ షోలాపుర్యార్ ప్రశ్నకు డాక్టర్ చందర్ బదులు చెప్పారు వారి సంఖ్య దాదాపు 13 కోట్ల మేరకు వుంటుందని కూడా ఆయన పేర్కొన్నారు

ఈ విషయంలో అన్ని స్థాయిలలోను అధ్యాపకులతో సంప్రదించడం జరుగుతుందని మంత్రి హామీనిచ్చారు.

తమిళనాడులో వ్యవసాయదారుల సమస్యలను అధ్యయనంచేసి, శాశ్వత పరిష్కారం కనుగొనే నిమిత్తం ఒక నిపుణుల సంఘాన్ని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు మద్రాసు వార్త.

లోకంతీరు

"ఈ మధ్య మన రాష్ట్రంలో బందిపోటు దొంగలు అంటున్నారు. అంటే ఎలా వుంటారండీ?"

"అంతా సినిమాల్లో చూపించినట్లే వుంటారు. అయితే యింకా గుర్రాలు వాడడం లేదు!"



విజయవాడలో రెండవ రోజున కూడా రెండు ఇళ్ళలో బందిపోటుల దోపిడీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 14— బందిపోటు దొంగలు ఈసారి విజయవాడను ఎన్నుకున్నట్టు కనిపిస్తున్నది విజయవాడలో వరుసగా రెండవరోజు రాత్రి కూడా దోపిడీ జరిగింది

గత రాత్రి అయోధ్యా నగర్‌లోని ఒక పురోహితుని ఇంటిలో మరో దోపిడీ జరిగింది. మొన్నరాత్రి పంమటపలో బ్యాంకు కాలనీ, రైల్వేకాలనీ వంటి వాటిపై పోలీసులు తమ దృష్టిని కేంద్రీకరించి వుండగా, దొంగలువారిని ఏమార్చి అయోధ్యానగర్‌ను ఎన్నుకొన్నారు.

పిమెంటు ఫ్యాక్టరీ సమీపంలో కట్టకు దగ్గరగావున్న రెండుఇళ్ళలో దొంగలుదొర్జన్యంగా ప్రవేశించి వాలుగు కుటుంబాలకు చెందిన మొత్తం 12వేల రూపాయల నగలు, నగదు దోచుకుపోయారు.

మొన్న విద్యాధరపురంలో ఆర్. టి పి. వర్క్స్ మేనేజరు ఇంటిని దోపిడీ చేసిన ముఠాయే రాత్రి జరిగిన దోపిడీకి కారకులని అనిపిస్తున్నది మొన్నటి ముఠావలెనే రాత్రి వచ్చిన ఆరుగురు కూడా రింగు బనియనులు, విక్కర్‌లు చేతిలో కర్రలు. బ్యాటరీలైటు ధరించారు. అయితే రాత్రి వచ్చిన ముఠా ఒక గొడ్డలిని కూడా వెంట తెచ్చుకున్నారు.

హిందీలోను, తెలుగులోను మాట్లాడుతూ ఎర్రరంగులో వున్నట్టు. వయసు 25 35 మధ్య వున్నట్టు తెలుస్తున్నది. మొన్న ఆరగంటపేపు దోపిడీ జరగ్గా రాత్రి రెండు ఇళ్ళలోను గంటసేపు దొంగలు యదేచ్ఛగా తమ కార్యక్రమాన్ని సాగించారు

పరిసరాలలోని ఇళ్ళవారు ఎవరూ బయటకు రాలేక పోయారు వచ్చిన వారిపై దుండగులు రాళ్ళు విసిరారు. పోలీసులకు ఈ సంఘటన జరిగిన గంట తర్వాత తెలిసింది. అది కూడా ఆ సమీపంలో సంచరిస్తున్న ఒక కానిస్టేబుల్ అయితప టౌన్ పోలీసు స్టేషనుకు వచ్చి దోపిడీ వార్త తెలియజేశాడు

ఎట్టకేలకు యస్. వి శ్రీ కె వెంకటేశ్వరు రాత్రి జరిగిన దోపిడీ గురించి ఈ విధంగా తెలిపారు.

రాత్రి ఎనిమిదు రెండు గంటల వేళ చీకటి. ఆరుగురు దుండగులు పౌరోహిత్యం చేసుకునే శ్రీ చిట్టా శ్రీరామమూర్తి ఇంటికి వెళ్ళారు. ఆ ఇంటికి ఉత్తరపు వైపున ఇళ్ళు లేవు కొంత దూరంలో రైలు కిట్టవుంది. ఎదురుగా దక్షిణపు వైపున ఇళ్ళు వున్నాయి. పిమెంటు ఫ్యాక్టరీ రోడ్డుకు బాగా లోపలగా ఈ ఇల్లు వుంది

దుండగులలో నలుగురు ఇంటి ప్రహరీ గోడను దూకి ఆవరణలోకి ప్రవేశించారు ఇద్దరు బయటనే వుండిపోయారు. గేటువద్ద ఆలికిడి విన్న శ్రీరామమూర్తి కుమారుడు వెంకటేశ్వరరావు (25 ఏళ్ళు వ్రక్క గది నుంచి బయటకు వచ్చారు.

దుండగులు అతడిని పట్టుకున్నారు అతడిని బెదిరించి తలిదండ్రుల చేత తలుపు తీయించారు. వెయ్యి రూపాయల నగదు, పీల ఒంటిపై వున్న నగలు ఒలిపించి తీసుకున్నారు అదే ఇంటిలో అద్దెకు ఇచ్చిన రెండు వాటాల తలుపులు గొడ్డలితో నగుల కోట్టి లోపలకు ప్రవేశించి నగలు వశ్రగ్రహించారు. ఈ ఇంటిలో దోపిడీ చేసిన మొత్తం ఆస్తి విలువ 6275 రూపాయలుగా అంచనా,

శ్రీరామమూర్తి ఇంటిలో దోపిడీ జరిగిన దాదాపు 40 నిమిషాలలోను ఇరుగు పొరుగు వారు కొందరు బయటకు రావడం, వెలువల వున్న ఇద్దరు దుండగులు రాళ్ళు విసరడం, ఎవరికి వారు లోపలికి వెళ్ళి తలుపులు వేసుకోవడం జరిగిందని డి. యస్ పి చెప్పారు.

శ్రీరామమూర్తి ఇంటిలో దోపిడీతో దుండగులు సంతృప్తిపడలేదు. ఎదురుగా వున్న పెంకుటింటిపై వారి దృష్టి పడింది నలుగురు ఈ ఇంటినుంచి ఆ ఇంటిలోకి

[మిగతా 5వ పేజీలో]

మహాత్మా గాంధి హత్యలో ఆర్. ఎస్. ఎస్. పాత్ర

లోక్‌సభలో ప్రధాని, చవాన్ భిన్నాభిప్రాయాలు

న్యూఢిల్లీ, నవంబర్ 14— మహాత్మా గాంధి హత్యలో ఆర్.ఎస్.ఎస్, జోక్యంపై నేడు లోక్‌సభలో ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ వై. బి. చవాన్‌ల మధ్య పరస్పర అభిప్రాయ భేదాలు వ్యక్తం అయ్యాయి

గాంధి స్మృతి గైడ్‌పై ఆర్.ఎస్ ఎస్. వారి దాడికి పాల్పడిన వాయిదా తీర్మానాన్ని అనుమతించడంపై జరిగిన చర్చలో శ్రీ దేశాయ్ జోక్యం కల్పించుకుంటూ గాంధీజీ హత్యలో ఆర్. ఎస్ ఎస్. పాత్ర లేదని అన్నారు. హత్యకుముందే నాథూరాం గాడ్సే ఆర్.ఎస్.ఎస్ నుంచి వైదొలగారని ఆయన చెప్పారు.

తాను ప్రధాని జీవితచరిత్ర చదివానని, దానిలో ఆయన గాడ్సేకు ఆర్.ఎస్ ఎస్. తో సంబంధం వున్నట్టు పేర్కొన్నారని శ్రీ చవాన్ చెప్పారు అయితే దానికి శ్రీ దేశాయ్ ఎటువంటి వివరణఇచ్చారనేది వేరే విషయమని శ్రీ చవాన్ అన్నారు

కాంగ్రెసు సభ్యుడు శ్రీ వి ఏ. సాధె ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని అనుమతించే విషయంపై తన నిర్ణయాన్ని స్పీకర్ శ్రీ కె.ఎస్. హెగ్డే వాయిదా వేసుకున్నారు.

ప్రశ్నోత్తరాల సమయం తర్వాత శ్రీ సాధె లేచి తన వాయిదా తీర్మానం గురించి స్పీకర్ దృష్టికి తెచ్చారు న్యూఢిల్లీలోని గాంధి స్మృతి గైడ్ శ్రీ దామోదర వాయరి. గాంధీజీ హత్యకు ఆర్. ఎస్. ఎస్ దే బాధ్యత అని శ్రీ మొరార్జీ తనపుస్తకంలో వ్రాసినట్టు చెప్పినందుకు ఆర్. ఎస్ ఎస్. కార్యకర్తలు ఆయనపై దౌర్జన్యం జరిపారు. ఇది అత్యవసరమైన ప్రాధాన్యతగలవమస్య అని శ్రీ సాధె అన్నారు.

తన తీర్మానం పక్షమంగానే వుందని ఆయన వాదిస్తూ. తన నిర్ణయాన్ని పునః పరిశీలించాలని స్పీకర్‌ను కోరారు.

శ్రీ సాధె విజ్ఞప్తిని శ్రీ జ్యోతిర్మయి బసు (సి పి. ఎం) శ్రీ కె. ఎల్ గుప్త (జనతా)లు వ్యతిరేకించారు. గాంధీజీ హత్యకేసు దర్యాప్తు జరుగుతున్నందువల్ల దానిని సభ ముందుంచరాదని శ్రీ గుప్త వాదించారు

అప్పటి రెవిన్యూమంత్రి ఆదేశంపైననే గాయత్రీదేవి అరెస్టు : షా కమిషన్ ముందు అధికారి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 14 — జైపూర్ రాజమాత శ్రీమతి గాయత్రీదేవిని, లెఫ్టినెంట్ కల్నల్ భవానీసింగ్‌ను విదేశీ మారక ద్రవ్యం పోదుపు, స్మగ్లింగ్ కార్యకలాపాల నిరోధక చట్టం క్రింద అప్పటి రెవిన్యూ, బ్యాంకింగ్ మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ ఆదేశాలపై అరెస్టు చేయడం జరిగిందని షా కమిషన్ ముందు నేడు వెల్లడైంది. శ్రీమతి గాయత్రీదేవి అప్పుడు ప్రతిపక్ష ఎం పి గా వుండేవారు.

ఈ అరెస్టులకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌గాని, రెవిన్యూ ఇంటెలిజన్స్ డైరెక్టరేట్ జనరల్‌గాని అధ్యర్యం వహించలేదని కూడా షా కమిషన్‌కు తెలిపింది. పై చట్టం స్మగ్లర్లు, విదేశీ మారక ద్రవ్యం మరియు ప్రయోగించడానికి పర్మిట్ అయిదు రోజుల విరామం అనంతరం విచారణలు ప్రారంభించిన షా కమిషన్ నేడు శ్రీమతి గాయత్రీదేవి, జైపూర్ మహారాజా మాన్‌సింగ్ పుత్రుడు లెఫ్టినెంట్ కల్నల్ భవానీసింగ్‌ల దిక్కెన్స్‌పై విచారణ చేపట్టింది.

వారిని 1975 జులై 30వ తేదీన అరెస్టు చేసి, ఢిల్లీలోని తిహార్ జైలులో వుంచారు

శ్రీమతి గాయత్రీదేవి "సి" తరగతి జైలులో ఐదు వేలు వున్నారని, ఆమెకు దగ్గరలోనే గ్వాలియర్ రాజమాత విజయరాజె సింధియా కూడా వుండేవారని, ఆ తర్వాత ఆమెను ఢిల్లీ సెంట్రల్ జైలుకు మార్చారని జైలు అధికారి ఒకరు చెప్పినట్టు షా కమిషన్‌కు చెందిన దర్యాప్తు అధికారులు తెలియజేశారు.

1976 జనవరి తొమ్మిదవ తేదీన శ్రీమతి గాయత్రీదేవిని విడుదల చేశారు. "సి" తరగతి జైలులో వుంచిన కల్నల్ భవానీ సింగ్ పెరోల్‌పై 1975 నవంబరు మొదటి తేదీన విడుదలైనారు.

ఈ కేసులకు సంబంధించిన 37 పేజీల సమాధానాన్ని నేడు షా కమిషన్ ముందు దదవడానికిగంట సేపువట్టింది. కమిషన్ నేడు సాక్షులను విచారించింది. విచారణకువిచేందుకు వచ్చిన వారిలో శ్రీమతి విజయరాజె సింధియా, శ్రీ ప్రణబ్ ముఖర్జీలో సహా నలుగురు వున్నారు.

1975 జులై 24 న శ్రీ ప్రణబ్‌ముఖర్జీ ముందు తెలియజేయకుండా ఒక సమావేశం ఏర్పాటు చేసి. ఆయనగదికి పిలిపించారని, ఆ సమావేశానికి అప్పటి ఆర్థిక శాఖ కార్యదర్శి కూడా హాజరైనారని అప్పటి రెవిన్యూ ఇంటెలిజన్స్ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎ. ఎస్. సాహ్నీ కమిషన్‌కు తెలియజేశారు.

Read this advertisement only if you have the qualities of a good salesman

SELL YOUR WAY TO GREATER SUCCESS
THROUGH
MARGADARSI MARKETING
PRIVATE LIMITED

This is a new set-up, or rather a novel set-up, designed to promote the sales of newspapers and periodicals published from Andhra Pradesh and outside.

We welcome you to the ranks of this new and dynamic marketing Agency about to start business operations throughout Andhra Pradesh down at the grass root level, with an office at each district headquarters.

We need :

SALES EXECUTIVE : The selected candidates will lead a team of sales promotion Assistants, in each district and will be reporting to the Head Office at Hyderabad. Candidates should be good at the art of salesmanship, and will be required to acquire a thorough knowledge of the intricacies of newspapers/magazines marketing. They will also maintain good contacts with the Agents.

Salary : Upto Rs. 500 per mensem PLUS cash incentives.

Age : Around 30 years

SALES ASSISTANTS They are the ones who will do the field work with regard to the sales promotion of newspapers/magazines, in the districts under the direction of Sales Promotion Executives. They will be young and energetic in the age group of 25 to 30 with an ambition to make a career in selling Salary Rs. 200 per month PLUS allowances for the out-door work, and cash incentives.

Local candidates of the respective districts will be preferred for both the posts

Please apply in a week's time with brief bio-data and passport size photograph to the Managing Director, Margadarsi Marketing Private Limited, Margadarsi House Abid Centre Hyderabad-500 001.

అందరూ

"తమసోమా జ్యోతిర్గమయ"

నెహ్రూ ఆదర్శాలు

శ్రీకాంత్ జి పెర్నాండెంట్ దృష్టిలో జవహర్లాల్ నెహ్రూ వట్టి మోసగాడు. శ్రీ రాజ్ నారాయణ్ దృష్టిలో భారత ప్రథమ ప్రధాని దేశద్రోహి. ఇక శ్రీ చరణ్‌సింగ్ మతం ప్రకారం నెహ్రూ అసలు భారత ప్రథమ ప్రధాని అయివుండవలసింది కాదు.

నెహ్రూ పట్ల జనతా పార్టీకి చెందిన మరికొందరు నాయకుల అభిప్రాయాలు కూడా ఇంతటి ప్రతికూలమైనవే. ఇంతటి విపరీతమైనవే.

సాధారణంగా రాజకీయవేత్తలవట్ల రాగద్వేషాలలో మార్పులు వస్తూవుంటాయి. ఒక కాలంలో ఒకరిని యుగ పురుషుడని, మహామహుడని ప్రస్తుతిస్తారు. ఆయన అధికారంనుంచి పైదొలగగానే, లేదా ఈ భౌతిక ప్రపంచం నుంచి అంతర్హితుడు కాగానే ఆయనలోని లోపాలను ఎన్నుతూ. జీవించి వుండగా ఆయన చేసిన పనులలో రంధ్రాన్వేషణ చేయడం జరుగుతుంది. అది మానవ నైజం.

ఈ మానవనైజానికే ఇటీవల నెహ్రూను పయితం గురి చేయడానికి జనతా పార్టీ నాయకులు కొందరు ప్రయత్నిస్తున్నారు. వీరిలో కొందరు నెహ్రూను ఆయన జీవించి వున్నప్పుడు ఆరాధించినవారే; ఆయన ఆదర్శాలు మహోత్తమమైనవని కీర్తించినవారే; లేదా, కనీసం ఆయనపట్ల తమకు వున్న వ్యతిరేక భావాన్ని లోలోపల అణచుకుని, బాహాటంగా ప్రశంసా వర్షం కురిపించిన వారే.

ఈ ప్రముఖులు ఇప్పుడు నెహ్రూపై దాడిచేయడానికి ఒక ప్రత్యేక కారణం వుండి వుండవచ్చు. రాజకీయంగా ఆయన కుమార్తె తమకు తీవ్ర ప్రత్యర్థి కావడం, ఆమె హయాంలో ఆత్యయిక పరిస్థితి కాలంలో వారు ఎన్నో బాధలకు గురికావడం, ఆ సమయంలో దేశంలో ఎన్నో అత్యాచారాలు జరగడం ఇందుకు ఒక కారణం కావచ్చు.

అయితే, కొన్ని విషయాలను చారిత్రక దృష్టితోనే పరిశీలించాలి; వాస్తవిక దృష్టితో, రాగద్వేషాలకు అతీతమైన సూక్ష్మదృక్పథంతోనే అంచనా వేయాలి. ముఖ్యంగా నెహ్రూ వంటి మహావ్యక్తులను గురించి, చరిత్రలో వారి పాత్ర, ప్రత్యేక స్థానాలను గురించి అంచనా వేసేటప్పుడు రాజకీయ రాగద్వేషాలకు ప్రాధాన్య మివ్వరాదు.

నెహ్రూ కేవలం ఒక రాజకీయ వేత్త కాదు ఆయన కేవలం ఒక రాజకీయ పక్షం వాడుకుడు కూడా కాదు. ఆయన ఒక ద్రష్ట. భారతదేశం గత్త చరిత్ర లోలోతులకు వెళ్ళి పరిశీలించగలిగినవాడు. భవిష్యద్భారతం స్వరూప స్వభావాలను కూడా ఆయన వీక్షించగలిగాడు.

శతాబ్దాలతరబడి పారతంత్ర్య శృంఖలాలలో క్రుగ్గి, రాజకీయంగా, ఆర్థికంగా, సాంఘికంగా, ఎంతో వెనుకబడిన భారత దేశం— ఒక ప్రక్క అన్ని రంగాలలో శరవేగంతో ప్రపంచం పురోగమిస్తుండగా, విదేశీ పాలనం కారణం వల్ల దానితోపాటు కలిసి నడవలేక పోయిన భారతదేశం—ఉక్కిన ప్రపంచంతో పాటు ముందుకు నడవవలెనంటే, ఆధునిక దృక్పథాన్ని సంతరించుకోవలెనని ఆయన గాఢంగా విశ్వసించాడు.

ఒకవక్క భోగభాగ్యాల ప్రక్కనే దుర్భర దారిద్ర్యం, రమ్య హర్మ్యాల పరసనే పూరిగుడిసెలు, ఆకలితో అలమటిస్తున్న ప్రేగుల ప్రక్కనే అజీర్తితో మూలుగుతున్న అపార సంపదల మధ్య సమన్వయాన్ని సాధించవలెనంటే, సంఘర్షణను నివారించవలెనంటే, ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానం అవసరమని ఆయన భావించాడు.

పరస్పర శత్రు శిబిరాలుగా మోహరించిన అగ్రరాజ్య కూటాలలో దేనిలోను చేరకుండా భారతదేశం— భారతదేశమే కాదు, సుదీర్ఘ పారతంత్ర్యంనుంచి విముక్తి పొందిన నవ ప్రాచ్యప్రపంచ దేశాలన్నీ అలీన రాజ్యాలుగా వుండాలని ఆయన భావించాడు.

ఈ విధంగా శతాబ్దాల బానిసతనం నుంచి విముక్తి పొందిన ఒక దేశానికి నవ పథ నిర్దేశం—మహోజ్వల ఆదర్శాల సందేశం—ఇచ్చిన వాడు నెహ్రూ.

ఒక్క మాటలో— ఆయన ఆదర్శాలైన ప్రజాస్వామిక సోషలిజం, సెక్యులరిజం, ప్రణాళికాబద్ధమైన ఆర్థికవ్యవస్థ, అలీనవిధానం, శాస్త్రీయమైన ఆధునిక దృక్పథం— ఇవి భారత దేశానికి అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికైనా అనుసరణీయాలే.

ఆయన ఆదర్శాల ఆచరణలో లోపాలు వుంటే, వాటిని సవరించుకొనవచ్చు. సవరించుకోవాలి అంతేకాని, ఆయన ఆదర్శాలనే కాదనడం దేశాన్ని తిరిగి వెనక్కి మళ్ళించడమే" కాగలదు.

తిరిగిపిండారీలు?

చరిత్ర పుస్తకాలలో చదువుకున్నాము— పిండారీలని, ఠగులని. దారి తోపిడీ బందిపోటు దొంగలు దేశంలో విశృంఖల విహారం చేసూ వుండేవారని. మహారాష్ట్రీ సామ్రాజ్య పతనం తర్వాత ఉపాధి కోల్పోయిన సైనికులు దంతులుగా బయలుదేరి ఊళ్ళమీదపడి దోచుకునేవారట. మరారీ దండువస్తున్నదనగానే ఊళ్ళకు ఊళ్ళు ఖాళీ అయిపోయేవట. పిండారీలను అణచివేయడానికి అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం చాలా పెద్ద యుద్ధాలు చేయవలసి వచ్చింది.

ఇటీవల మన రాష్ట్రంలో అక్కడక్కడ—ముఖ్యంగా హైదరాబాదులోను, విజయవాడలోను, మరికొన్ని చోట జరుగుతున్న బందిపోటు దొంగతనాలు చూస్తుండగా ఆనాటి పిండారీలు, ఠగులు జ్ఞాపకం వస్తున్నారు. రహస్యంగా కన్నుకప్పి, కన్నం వేసి, ఇంటిలో చొరబడి దొంగతనాలు చేయడం అరొక పద్ధతి. అలా కాకుండా, ఏడెనిమిది మంది దొంగలు ముఠాగా రావడం, దౌర్జన్యంగా ఇంటి తలుపులు బద్దలుగొట్టి, లేదా తెరిపించి, చొరబడి, అడ్డువచ్చిన వారిని గాయపరిచి, చేతికందిన వాటిని చంకన పెట్టుకుని ఎంత ఆకస్మికంగా వచ్చారో అంత ఆకస్మికంగా మాయం కావడం—ఇది చాలా ఆశ్చర్యం కలిగిస్తున్న పద్ధతి. ప్రజలను భయభ్రాంతులలో ముంచెత్తుతున్న పద్ధతి.

గత శని, ఆదివారాలలో విజయవాడలో జరిగిన తోపిడీలు ఈపద్ధతిలోనే వున్నాయి. దొంగలకు చేజిక్కిన సొమ్ము పెద్దగా లేకపోవచ్చు. కాని, వారు తోపిడీకి అవలంబించిన పద్ధతే భయానకంగా వున్నది.

వీరెవరు? ఎక్కడివారు? పోలీసులను, ప్రజలను కన్నుగప్పి ఎలా తిరుగుతున్నారు? ఎక్కడ దాక్కుంటున్నారు? ఈప్రశ్నలకు సమాధానాలు దొరకడంలేదు. ఈ దొంగతనాలు మరింతగా ముదరక ముందే పోలీసు అధికారులు మరింత కటుదిట్టంగా బందోబస్తుఏర్పాటుచేయడం, దొంగలను పట్టివేయడానికి సమస్త ప్రయత్నాలు చేయడం అవసరం. ఈ విషయంలో పోలీసులకు పూర్తి సహాయ సహకారాలను అందజేయడం పౌరులవిద్యుక్తధర్మం.

నిత్యసత్యములు

"ఆలోచనకు ఒక తలకంటె రెండు తలలు ఎప్పుడూ నయమే."

—ఇంగ్లీషు సామెత.

గోధుమ పంట వేర్వేరు నేలలలో సాగుచేసే పద్ధతి

గోధుమ పైరు ముదుగు పోయే పొరవంతమైన నేలలలో బాగా పండించవచ్చు. ఎర్ర గరక నేలలు, ఇసుక నేలలలో కూడా ఎక్కువ తడులను, ఎరువులను ఉపయోగించి గోధుమ పంట పండించవచ్చు. నవంబరు మొదటి వారంలో విత్తనం నాటడం అవసరం. ముందుగా పంటకు నష్టపోనాలికాలాంటి రకాన్ని సవరంబరు రెండవ వారంలో నాటాలి. వర్షాధారంతో పండించేటప్పుడు అక్టోబరు రెండవ వారంలో విత్తనం నాటాలి. 5-6 సెంటీమీటర్లు (2-2½ అంగుళాలు) లోతులో నాటాలి. వరుసకు - వరుసకు ఎడం 18 నుంచి 23 సెం.మీటర్లు వుండాలి. శుద్ధి చేసిన విత్తనంనే నాటాలి. విత్తనం శుద్ధిచేయడానికి ఎగ్రాసాన్ జి. ఎస్. లేక సెరెసాన్ 2.5 గ్రాములు కేజీ విత్తనానికిగాని లేక సెటావెక్స్ 3 నుంచి 2.5 గ్రాములు ఒక కేజీ విత్తనానికిగాని వాడి శుద్ధిచేయాలి.

మొక్కమొలిచిన తరువాత వరుసల మధ్య గొర్రు త్రవ్వి వరుసల మధ్యను వరుసలలోను కలుపు మొక్కలు లేకుండా చిమ్మాలిందాలి. పైరు మొక్కదశలో అనగా 30-40 దినాల లోపల పూర్తిగా కలుపు మొక్కలను లేకుండా చేయాలి. పెద్ద ఆకులు (ద్విదళ బీజమొక్కలు) కలుపు మొక్కలు నివారించడానికి 2-4-డి సోడియంపొడి ఒక కేజీ 600-650 లీటర్ల నీటిలో కలిపి ఒక హెక్టారు భూమిలో పైరు 30-40 రోజులు అయ్యాక వున్నప్పుడు పిచికారీ చేయవచ్చు.

ఎరువులు

సారవంతమైన భూములలో సకాలంలో పైరు నాటునప్పుడు హెక్టారుకు 100-125 కేజీలు నత్రజని, 50-60 కేజీలు భాస్వరం, 40 కేజీలు పొటాష్ వేయాలి సారవంతమైన భూములలో ఆలస్యంగా నాటినప్పుడు 60-80 కేజీలు నత్రజని, 30-40 కేజీలు భాస్వరం, 20 నుంచి 25 కేజీలు పొటాషియం ఎరువు ఒక హెక్టారుకు వేయాలి ఇదే హెక్టారులో ఎరువులను భూసారం తక్కువ గల భూములలో పిట్ట పనరులు కలిగి సకాలంలో నాటే పైరుకు వాడాలి. వర్షాధారంతో నాటే పైరుకు హెక్టారుకి 40 కేజీలు నత్రజని, 40 కేజీలు భాస్వరం వేయాలి ఎరువులను భూమిలో విత్తనం కంటే 2-3 సెంటిమీటర్లు ఎక్కువ లోతులో అనగా పది సెంటీమీటర్ల లోతులో గొర్రుతో వేయాలి. ఈక్కడ రాతువు లోపంవుంటే హెక్టారుకు 20 కేజీలు చొప్పున విత్తనం నాటడానికి ముందుగా భూమిలో వేయాలి.

వేలమట్టి వర్షపాత పరిస్థితుల నమపరించి గోధుమ పైరుకు 6 నుంచి 8 నీళ్ళయాలు పారు పెట్టవలసి వుంటుంది మొట్టమొదటిసారి పెట్టవలసిన నీరు పైరు నాటిన 20-25 రోజులలో అనగా శీతలం ప్రారంభ్యే దశలో తప్పక పెట్టాలి పిలక తొడగడం పూర్తిఅయ్యే సమయంలో అనగా 35-40 రోజులు పైరు వయస్సులో, కణుపుదశ 45-50 రోజులు పైరు దశలో, పూతకు ముందర 55-60 రోజులు, పైరు దశలో, గింజలు పాలుబోసుకొను సమయంలో (65-70 రోజులు పైరు వయస్సు). గింజలు గట్టిపడుదశలో (75-80 రోజులు పైరు వయస్సు) నీరు పెట్టాలి.

ఇసుక నేలలకు 2-3 తడులు అదనంగా కావలసి వుంటుంది. పూతకు ముందర గింజ తయారీ సమయంలో నీరు సకాలంలో పెట్టకపోతే పంట దిగుబడి తగ్గుతుంది గింజలు పిల్చరంగా తయారుకావు గోధుమ పంటకు ముఖ్యంగా వచ్చే కీటకాలలో చెదపురుగులు చాలా ముఖ్యమైనవి వీటి నివారణకు ఆల్డ్రిన్ అయిదు శాతం పొడిని హెక్టారుకు 25 కేజీలు చొప్పున విత్తనం వేయడానికి ముందుగా భూమిలో కలియదున్నాలి. కాండం దొలుచు పురుగు, పైరెల్లా ఆర్మీవర్మ్ నివారణకు ఎం, హెచ్ సి పదిశాతం పొడి హెక్టారుకు

పొడి పంటలు

25 కేజీలుగాని, కార్బరిల్ (సెవిన్ 50 డబ్ల్యు.పి) 2.5 కేజీలు హెక్టారుకు, మెనోక్రోటోఫాస్ (నువాక్రాన్ 1000 లేక సుమాథియాన్ 1000 ఇ.సి) 500 మిల్లీ లీటర్లు హెక్టారుకు లేక డైక్లోరోవాస్ (నువాన్ 100 ఇ.సి) 500 మిల్లీ లీటర్లు హెక్టారుకు పిచికారి చేసి ఈ చీడపురుగులను నివారించవచ్చు. తుప్పు తెగులు, బైయిటు తెగులు రాకుండా డైథేన్ 0.2శాతం పిచికారీచేసి నివారించవచ్చు. పైరు కాడ పసిమి దశలో కోయాలి బాగా పండే వరకు పొలంలో ఉంచిన కొనేటప్పుడు గింజలు రాలిపోతాయి.

గోధుమ పైరును తగుసాగు పద్ధతులు అవలంబించి పరిపక్వమైన విత్తనం ఎన్నిక చేసుకొని నవుడుకారి ఉన్న భూములలో కూడా పండించవచ్చు రకాలలో కల్యాణి సోనా సోనాలికా, హిరా, డబ్ల్యు 857, హెచ్ డి 1944, పి 908 వంటి భూములకు అనువైనవి. పరిపక్వమైన రకాన్ని ఎన్నిక చేసుకొని, పరిపక్వమైన యాజమాన్య పద్ధతులు అవలంబించిన మంచి పంటను పండించవచ్చు. నవటికారి భూములకు, జిప్సమ్ వేసి కలియ దున్నాలి. తరుకు నీరుపెట్టి భూమిలో వున్న హానికరమైన లవణాలుపోయేటట్టు ముదుగువిరు బైటకుపోయే ఏర్పాటుచేయాలి. ఇట్టి భూములలో ఏప్రిల్ నుంచి నవంబరు వరకు జీలగు-పిచ్చిల్లు పండించినంతవరకు నవుడు తగ్గుతుంది క్రమేపీగా మెత్తగాదున్ని విత్తనాల మొలకెత్తడానికి వలిసైన వదును ఉన్నప్పుడే గోధుమ విత్తనాలు నాటాలి నవంబరు మూడవ వారం లోపున ఉప్పు భూములలో హెక్టారుకు 100 కేజీల విత్తనం లేవ్వున గొర్రుతో వరుసలలో నాటాలి హెక్టారు పైరుకు 120 కేజీలు నత్రజని, 60 కేజీల భాస్వరాన్నం, 60 కేజీల పొటాష్ వచ్చే రసాయనిక ఎరువులు వేయాలి. దగ్గిర దగ్గిరగా భూమి పైపైన తగులునట్టు వీరు వలుగా పెట్టాలి. పండకాలంలో 910 తడులు అవసరమౌతాయి

గోధుమ పైరుకు వచ్చే తెగుళ్ళలో ముఖ్యమైన త్రుప్పు తెగులు (మూడు రకాలు నలుపు, గోధుమవర్ణం, పసుపుపచ్చ) కాటుకతెగులు, వేరుకుళ్ళు తెగులు ఈ తెగుళ్ళ నుంచి పైరును కాపాడడానికి తెగుళ్ళులేని పైరులనుంచి మంచి విత్తనం ఎన్నికచేసికొనాలి ఈ తెగుళ్ళను తట్టుకొనే కిగల రకాలను పండించాలి త్రుప్పు తెగుళ్ళలో పల్చరంగు త్రుప్పు, గోధుమవర్ణంగల త్రుప్పు తెగులు మనరాష్ట్రంలో వస్తాయి డైథేన్ జడ్-78 మందు 0.2శాతంమందు ఈ తెగుళ్ళు రావడానికి వారం పదిరోజులు ముందుగా చల్లడంవలన ఈ రెండు త్రుప్పుతెగుళ్ళనుంచి పైరుఎక్కువగా నష్టపడకుండా కాపాడవచ్చు

ఈ మందు ఆకు ఎండు తెగులును కూడా అరికట్టుతుంది త్రుప్పు తెగుళ్ళు రాకుండా అరికట్టడానికి 5-6 సార్లు మందు పిచికారీ చేయాలి కల్యాణి సోనా, పి.వి. 18, ఎన్.పి. 824 రకాలు కాటుక తెగులును తట్టుకోగలవు బోనాలికా రకానికి ఈ తెగులు అంతగా రాదు. సూర్యరశ్మితోగాని, వేడి నీటితోగాని, వైటావెక్స్ మందుతోగాని విత్తనం శుద్ధిచేసి నాటిన ఈ తెగులు రాదు. వేరుకుళ్ళు తెగుళ్ళను అరికట్టడానికి విత్తనాన్ని "త్రైరమ్" (ఒక కేజీ విత్తనానికి 2 గ్రాముల మోతాదు) మందుతోగాని ఒకగ్రాము బ్రావికాల్ మందు, ఒకగ్రాము త్రైరమ్ మందుతో ఒక కేజీ గోధుమ విత్తనం శుద్ధిచేసి నాటాలి. విత్తనం శుద్ధి చేసేటప్పుడు విత్తనం బాగా పొడిగా ఉండాలి ఆకిగా విత్తనంలో పిచికారాంకన్నా తక్కువ తేమ ఉండాలి లేదోపో ఎక్కువ తేమ ఉన్న విత్తనం రసాయనికపు మందులతో శుద్ధిచేసిన విత్తనం మొలకెత్తే శక్తి తగ్గుతుంది

మన ప్రాంతానికి అనువైన హెచ్చు దిగుబడినిచ్చే గోధుమ రకాలను ఎన్నిక చేసుకొని విస్తీర్ణమైన యాజమాన్య పద్ధతులను అవలంబించి ఎక్కువ గోధుమ పంటను పండించవచ్చు.

—శ్రీ గోనా రామారావు.

1977 నవంబర్ 15 మంగళవారం	1977 నవంబర్ 16 బుధవారం
శ్రీ పింగళ నామ సంవత్సర కార్తీక శు॥ పంచమి 3 రా॥ 1-19 పూర్వాషాఢ: రా॥ 8-42 వర్జ్యం; ఉ॥ 1-17 నుంచి 8-41 వరకు వ తె. 4-14 నుంచి 5-40 వరకు	శ్రీ పింగళ నామ సంవత్సర కార్తీక శు॥ షష్ఠి: రా॥ 11-11 ఉత్తరాషాఢ: రా॥ 7-17 వర్జ్యం: రా॥ 11-04 నుంచి 12-35 వరకు

చిత్రసీమ

"గడుసు పిల్లోడు"—సమీక్ష

రామకృష్ణా ఆర్ట్స్‌వారి ఈ చిత్రం మూడు హంగుల సమ్మేళనం—హాస్యం, ఫ్యామిలీ డ్రామా, క్రైం. రామయ్య చెల్లెలు వార్తలను పెదవాడైన సుదర్శన రావు ప్రేమించి గుళ్ళో పెళ్ళి చేసుకుంటాడు. ఇది సుతరామూ ఇష్టంలేని రామయ్య సుదర్శనరావును చెంప దెబ్బలు కొట్టి, అవమానించి పంపిస్తాడు.

తరువాత బ్యాంకి ఏజెంటు అయిన సుదర్శనరావుకు రవి అనే కొడుకు. రవిని రహస్యంగా మేనమామ రామయ్య ఇంటికి పంపిస్తుంది పార్వతి. మేనమామ



"గడుసు పిల్లోడు"లో జమున, శోభన్‌బాబు

కూతురు లతను రవి ప్రేమిస్తాడు. ఈ ప్రేమ సంగతి తెలిసిన సుదర్శనరావు, రవి తన చెల్లెలు కొడుకని తెలిసిన రామయ్య మండిపడతాడు. మధ్యలో పాపారావు పాపాలు తోడు కాగా, కథ మంచి క్లయిమాక్సు అందుకుంటుంది.

చివరకి ఎటు తిరిగి హీరో హీరోయిన్లు ఏకం కాకతప్పదు కాబట్టి, అదిఎలా అయిందన్నదే ఈ చిత్రంలో క్లయిమాక్సు. ఈ క్లయిమాక్సులో చాలా కాలంగా విడిపోయిన రెండు కుటుంబాలు ఏకం కావడం జరుగుతుంది.

ఈ చిత్రానికి దర్శకుడు శ్రీ కె. బాపయ్య బాగేస్. రాజబాబుల హాస్యాన్ని మెళవించి. దాదాపు మూడు వంతులు చిత్రం ప్రేక్షకులను నవ్విస్తూనే నడిపించాడు. ఇందులోతండ్రి కొడుకులుగా శోభన్‌బాబు డిపాత్రాభినయం చేశారు. ఇంకా జమున, మంజుల, దేవిక, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రమాప్రభ, రామలింగయ్య, జయమాలిని మొదలైన అగ్రతారాగణమంతా వుండి, వివిధ పాత్రలలో తమదైన రక్తికట్టించారు.

ఈస్టుమన్ కలర్‌లో తీశారు. ఈ చక్కని కాలక్షేపం కథాచిత్రానికి నిర్మాత ఏమ్ రామకృష్ణారెడ్డి కాగా, విడుదల తారకరామా

రంగుల కట్నం

రమణి

లంచాల పరిభాష

గుమ్మంలో ఎదురైన వారు ముపలాడుతున్న వివరిస్తే—

"పీడిది గిడ్డివాడు దగ్గర తుక్కు మనస్తత్వం వాడు తినడు తినే వాళ్ళను తిన నివ్వడు"— తల నెరిసిన హెడ్డు గుమాస్తా కుర్ర ఆఫీసరు మీద కామెంటు—

"ఆఫీసు కిటికీలకే కాదు ఆఫీసు కుర్చీల్లోనూ దేలాడుతున్నాయ్ వట్టి వేళ్ళు తడికెలు. తడిపితేగాని లాభం లేదు"— ఒక దమత్కారి వినుడు.

పెద్ద హోటళ్ళలో బారీగా బిల్లు చెల్లించడంతోబాటు వచ్చే కాస్త చిల్లరనీ కూడా త్యాగం చేయాల్సివుంటుంది ఆ త్యాగానికి వాజాకైన పేరు "టిప్". ఓ కవిశ్రేష్ఠుడు టిప్పు గురించి జేర్సీని చూసి టిప్పు సుల్తానుగా అభివర్ణించి ఈర్ష్య వెళ్ళబోశాడు.

"ప్రొబేషన్ పీరియడ్ అయ్యేదాకా పథ్యం చెయ్యరాలంటే విన్నాడుకాదు. వాడి బర్మం'— లంచం జబ్బు మనిషి ఉద్యోగం మరణించగా ఆ ఉద్యోగి తండ్రి ఆవేదన

"పైరాబడి వున్నవాడు ప్రెసిడేంటీ కాదు—గజరాజు కొనగలడు"

అన్నాడు చిరునవ్వుతో గోముగా. వాకు అర్థంకాలేదు. తర్వాత వో అనుభవశాలి చెప్పాడు దానికి భాష్యం - పెళ్ళి అన్నాక తీరనివ్వుతో గోముగా. వాకు అర్థంకాలేదు. తర్వాత వో అనుభవశాలి చెప్పాడు దానికి భాష్యం - పెళ్ళి అన్నాక తీరనివ్వుతో గోముగా. వాకు అర్థంకాలేదు. తర్వాత వో అనుభవశాలి చెప్పాడు దానికి భాష్యం - పెళ్ళి



అన్నాడు చిరునవ్వుతో గోముగా. వాకు అర్థంకాలేదు. తర్వాత వో అనుభవశాలి చెప్పాడు దానికి భాష్యం - పెళ్ళి కొడుకుని చెయ్యడమంటే కొత్త గుడ్డిలు కట్టించడం అని. ఓరి పిరుగా అనుకున్నాను.

దైవ్వపడితే, కాదు, గుమాస్తాకు చెల్లించే దాన్నిబాబా "ముడుపు" అనడం తిడ్డు. బ్రాహ్మణ్యానికే కాదు బంట్రోతుకు యిచ్చేదాన్ని "పడిణ" అంటారు. ఇంకా వడుమావం, బరువు ముట్టచెప్పడం, కిట్టాన్ని కవిపెట్టడం— లాంటి మాటలు వాడుకలో వున్నాయ్. ఇంజనీర్లకు కాంట్రాక్టరు యిచ్చేని "కానుకలు" కావంటే వర్వంటేజ్—పైరాబడి రావి పూళ్ళని "పర్సెంటేజ్ సెంటరుగా" వ్యవహరిస్తారు.

కొత్తగావచ్చిన ఆఫీసర్ని ప్రొద్దున్నే యింటి దగ్గర కిట్టుకోడానికి ఓ పెద్ద మనిషి వెళ్ళాడ్ట. "అయ్యగారు మదికిట్టుకొన్నారు ఏమీముట్టుకోరు అని చెప్పి వెంపెంటు ఆఫీసరుగారి దార్యి ఆ పెద్ద మనిషి దాన్ని లంచాల పరిభాషలో అర్థం చేసుకుని కొత్త ఆఫీసరుగారు ఏమీ పుచ్చుకోరని భారీ ఎత్తున ప్రచారం చేయడంవల్ల అయ్యగారికి బోణీలు కాలేదుట—

ఈ దేశంలోని అణువణువూ నువ్వే అయి, అచేతనమైన పైకృతి చైతన్యం ప్రవాహిస్తూ—ఆఫీసర్ల భార్యల ఆకర్షిస్తున కోర్కెలు తీర్చే అలాదీన్ అద్భుత దీపానివై—"ఓ లంచమా! వర్ధిల్లు!!!"

శ్రీ బి. ఎన్. రెడ్డి

శ్రీ బి. ఎన్. రెడ్డి ఆకస్మిక మరణ వార్త ఎంత సంతాపం కలిగించిందో ఆయన గురించి మీరు నవంబర్ 10 వ తేదిన "ఆంధ్రజ్యోతి"లో వ్రాసిన సంపాదకీయం అంత ఊరట కలిగించింది.

సినిమా మనిషిగా తెరపైరవీయ పీలు లేని ఉత్తమ కళాప్రవృత్తులలో ముఖ్యుడు శ్రీ బి. ఎన్. రెడ్డి. తెలుగువారి హృదయాలలో త్యాగయ్యగా, భోజన్నగా, వేమన్నగా రూపుదిద్దుకొని స్థిరపడిపోయిన త్యాగయ్యగారిని తెరకు పరిచయం చేసినవాడు శ్రీ బి ఎన్. ఒక పాత్రగుమ్మిని, ఒకదేవులపల్లిని సినిమాలకుతెచ్చి అసాధారణ మేధావులనే కాక వాడు అతి సామాన్యులనూ అలరింపజేయగలవారని అనిపించినవాడు శ్రీ బి. ఎన్., డి. వి. నరసరాజుని కూడాఅయనే పరిచయం చేశాడు సినిమాలకు.

మీరన్నట్లు మల్లీశ్వరి వారికి మణిమకుటం అయిన సినిమాలు కవిత్వమైతే మల్లీశ్వరి భావకవిత్వం కాని, బంగారుపాప వారికి ముద్దుబిడ్డ. మల్లీశ్వరి తీసేటప్పుడు దేవులపల్లి పాటలు నే ఆయన పంపుకుంటారట. అప్పుడు కొంచెం మనస్సులో "ఇది" అనిపించినా భరతవాక్యం వింటే అది ఎంతో సముచితంగా వున్నదనిపించిందని దేవులపల్లివారే ఒకసారి మదరాసులో తమకు శ్రీ బి ఎన్. రెడ్డికీ కలిసి చేసిన సన్మానసభలో కూట్లాడుతూ చెప్పారు.

అదే సభలో ప్రసంగిస్తూ సుప్రసిద్ధ మహాకవి శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు బొచిత్యానికి బి ఎన్. రెడ్డి పెట్టినదిపేరంటూ సోదాహరణగా చెప్పారు.

ఎలూరిపాటి అనంతరామయ్య, గుంటూరు.

సముచితం

రాష్ట్రంలో మూడు రోజులు పర్యటించవలసిన మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పర్యటన రద్దు చేయడంలో ముఖ్యమంత్రిశ్రీ వెంగళరావు తీసుకున్న నిర్ణయం సముచితంగా వున్నది,

జి. వి. రామకృష్ణ, పీలాలు

జన వాక్యం

"సమాచార్" భవిష్యత్తుపై నిర్ణయం హర్షదాయకం

"సమాచార్" వార్తా సంస్థను రద్దుచేసి పూర్వపు వార్తా సంస్థలైన పి టి ఐ., యు ఎన్ ఐ., సమాచార్ భారతి, హిందూస్థాన్ సమాచార్‌లను పునరుద్ధరించాలని కేంద్రం తీసుకొన్న నిర్ణయం చాలా హర్షదాయకం. వాస్తవానికి జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రభుత్వం తీసుకొన్న మంచి నిర్ణయం ఇదొక్కటే! నవంబరు 12 "ఆంధ్రజ్యోతి" సంపాదకీయంలో చెప్పినట్టు దేశంలో ఒకటి కంటే ఎక్కువ వార్తా సంస్థలుండాలి. వార్తా సేకరణలో, సంపాదనలో వాటి మధ్య పోటీని ప్రోత్సహించాలి అప్పుడే నిజమైన వార్తలను మనం వినగలుగుతాము.

కాగా, ఆ వార్తా సంస్థలు స్వతంత్ర పద్ధతులలో పనిచేయడానికి వీలుగా ప్రాథమిక దశలో ప్రభుత్వం వాటికి సాధ్యమైనంత సహాయం అందజేయాలి 1978 మార్చి 31న "సమాచార్" ఇవ్వవలసిన అప్పులు మొత్తం 95 లక్షల రూపాయలు ప్రభుత్వం రద్దు చేయడం అత్యంత హర్షదాయకం. ఈ నిర్ణయం ఆ వార్తా సంస్థలు స్వతంత్రంగా పని చేయడానికి దోహదకారి కాగలదు. అదేవిధంగా సమాచార్ సిబ్బందికి ఇప్పుడు వారు తీసుకొంటున్న జీతాలు తగ్గించడం జరగదని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటిస్తే ఆ సిబ్బంది మీద కత్తి వేయబోతున్నదనేభయం వారిలో తొలగిపోతుంది

పురిపాక శ్రీరామచంద్రమూర్తి. గుంటూరు.

"సంతోషకరం"

"సమాచార్" వార్తా సంస్థను విభజించి పూర్వం ఉన్న వాటిలాగు వేర్వేరు వార్తా సంస్థలను పునరుద్ధరించాలని తీసుకొన్న కేంద్ర మంత్రివర్గ నిర్ణయం చాలా హర్షదాయకంగా వున్నది పత్రికా స్వాతంత్ర్యంపట్ల విశ్వాసం ఉన్న వారందరికీ ఇది చాలా సంతోషకరమైన వార్త.

జనతాపార్టీ ఎన్నికల వాగ్దానాలలో ఒకటైన "దేశంలో పత్రికా స్వాతంత్ర్యాన్ని పునరుద్ధరించాలన్న" విధానాన్ని అమలు పరుస్తున్నందుకు ఆ పార్టీ వారిని అభినందిస్తున్నాను.

ఈ వార్తా సంస్థలు స్వతంత్రంగా పని చేయడానికి ప్రభుత్వం సాధ్యమైనంతగా తోడ్పడాలని కోరుతున్నాను.

పంతం రాంబాబు. గద్దవాపల్లి.

బంద్‌కు పురికొల్పడం ప్రజాస్వామ్యం కాగలదా?

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం బర్తరఫ్ కోసం 28వ తేదీన బంద్‌కు మార్క్సిస్టు, జనతా పార్టీలు పిలుపు ఇవ్వడం దురదృష్టకరం. రెండు నెలలలో కాపవపర ఎలాగు ఎదుర్కొనవలసి వుండగా, ఇది పెద్ద ప్రజా సమస్య అన్నట్టుగా బంద్‌లు, పస్తులు అని ప్రజలను రెచ్చగొట్టడంలాంటి పద్ధతులను అవలంబించడం ప్రజాస్వామ్యం కాగలదా?

దీనివ్వారా ప్రజలలో వున్న పాసుబాటు పోయి వ్యతిరేక భావం ఏర్పడడం కాయం. ఈ బంద్ ప్రయత్నాన్ని విరమింపుకొని రెండు నెలలు ఓపికపట్టి, ప్రజాసమస్యలకు కాలాన్ని పెచ్చించి, ఎన్నికలలో ఎలాబలాలు తేల్చుకోవడం మంచిదని రాష్ట్ర జనతా, మార్క్సిస్టు నాయకులకు మనవి చేస్తున్నాను

టి.వి.పి. బంగారయ్య, ఆకివీడు.

వార్తల వెనుక విశేషాలు

హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం

1959 లో ఢిల్లీలో మొట్టమొదటి టెలివిజన్ కేంద్రం స్థాపించిన 16 సంవత్సరాలకు 1975 లో హైదరాబాద్ కేంద్రం ప్రారంభమైంది. ఈ 16 సంవత్సరాల కాలంలో మన దేశంలో టెలివిజన్ కేంద్రాల విస్తరణ నామమాత్రంగానే జరిగింది. 1972లో బొంబాయి కేంద్ర స్థాపన తరువాత విస్తరణ కార్యక్రమాలు చురుకుగా అమలుజరిగాయి 1973 లో పూనా, శ్రీనగర్, అమృతసర్ కేంద్రాలు, 1974 లో మద్రాస్, కలకత్తా, లక్నో కేంద్రాలు, 1977 లో జైపూర్, రాయపూర్, గుల్బర్గా కేంద్రాలు ప్రారంభమయ్యాయి మధ్యప్రదేశ్‌లో రిలే కేంద్రంకూడా 1977లో ప్రారంభమయింది.

1976 లో ఉపగ్రహం ద్వారా విద్యాబోధన పథకం అమలులోకి వచ్చిన తర్వాత భారతదేశంలో టెలివిజన్ చరిత్ర కొత్త మలుపు తిరిగింది. ఆ కేంద్రాల ద్వారా అమలుపరచిన ఈ పథకంవల్ల ఆంధ్రప్రదేశ్, కర్నాటక, ఒరిస్సా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్‌లలోని 2401 గ్రామాలకు టెలివిజన్ కార్యక్రమాలు అందుబాటులోకి వచ్చాయి. హైదరాబాద్ కేంద్రంనుంచి వ్యవసాయం, ఆరోగ్యం, పౌష్టికాహారం, పిల్లలు సంక్షేమ

"కేంద్రంతో సంప్రతించి జమ్మూ-కాశ్మీర్ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయలేదు"

హోమ్‌మంత్రి శ్రీ చరణ్‌సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 13— విచారణ లేకుండా ప్రజల్ని డిటెయిన్ చేయడానికి పత్రికలపై ఆంక్షలు విధించడానికి వీలుగా విధించిన ఆర్డినెన్స్‌పై కేంద్ర ప్రభుత్వపు అభిప్రాయాన్ని, ప్రజాభిప్రాయాన్ని కేంద్రం జమ్మూ - కాశ్మీర్ ప్రభుత్వానికి తెలియజేసింది.

ప్లానింగ్ కమిషన్ సమావేశం సందర్భంగా వేదిక్కడ ఏర్పాటు చేసిన జనతా పార్లమెంటరీ పార్టీ సమావేశంలో కేంద్ర హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్ ఆ విషయం తెలియజేశారు.

డిటెన్షన్‌కు వీలు కల్పించే ఆర్డినెన్సు అటు జమ్మూ-కాశ్మీర్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు జారీచేసిన విషయాన్ని కొంతమంది పత్రికలు లేవనెత్తినప్పుడు శ్రీ చరణ్‌సింగ్ ఆ విషయం చెప్పారు. ఆ ఆర్డినెన్స్ జారీచేయక ముందు జమ్మూ - కాశ్మీర్ ప్రభుత్వం కేంద్రంతో సంప్రతించలేదని ఆయన స్పష్టం చేశారు. అయితే ఆర్డినెన్స్ జారీ చేసిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలియజేసినట్టు కేంద్ర హోమ్ మంత్రి చెప్పారు.

జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రం ప్రత్యేకహోదా అనుభవిస్తున్న కారణంగా అటువంటి ఆర్డినెన్స్ జారీచేసే అధికారం ఆ రాష్ట్ర ప్రభుత్వం కలిగివుంది.

ఆర్డినెన్సులోని కొన్ని నిబంధనలను, ప్రత్యేకించి విచారణ లేకుండా డిటెయిన్ చేయడానికి, పత్రికలపై ఆంక్షలు విధించడానికి పంబంధించిన నిబంధనలను జమ్మూ-కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా దృష్టికి తేస్తూ కేంద్ర హోమ్ మంత్రి లేఖ వ్రాసినట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కాశ్మీర్ ప్రభుత్వంచే శ్వేతపత్రం తయారీ

శ్రీనగర్, నవంబరు 13— దేశవ్యాప్తంగా విమర్శకు గురైన ప్రజాభద్రతా ఆర్డినెన్స్ ఎందుకు జారీచేయవలసివచ్చిందో వివరిస్తూ జమ్మూ - కాశ్మీర్ ప్రభుత్వం ఒక శ్వేత పత్రాన్ని తయారుచేస్తున్నట్టు అభిజ్ఞ వర్గాలు తెలియజేశాయి.

ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గ పరిశీలనలో వున్న ఆ పత్రాన్ని కొద్ది రోజులలో ప్రకటించవచ్చునని ఆ వర్గాలు తెలియజేశాయి.

చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు ద్వితీయ ప్రాధాన్యత

శ్రీ జయప్రకాశ్ ప్రకటనపై డాక్టర్ చెన్నారెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్, నవంబరు 13—చిన్న రాష్ట్రాలు ఏర్పాటుచేయాలని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ బహిరంగ ప్రకటనలు చేసేముందు ఆ విషయం గురించి జనతా ప్రభుత్వానికి చెప్పివుండే బాగుండేదని ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేదిక్కడి చెప్పారు.

అయిన ప్పటికీ, ప్రత్యేక తెలంగాణా ఆందోళన సమయంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తొందరపాటు లుబ్బలేదని ఆయన అన్నారు.

విలేకరులతో మాట్లాడుతూ, ఇప్పుడు చిన్నరాష్ట్రాల ఏర్పాటు సమస్యకు ద్వితీయ ప్రాధాన్యతవుందని డాక్టర్ రెడ్డి అన్నారు.

హైదరాబాద్‌లో మొన్న జరిగిన ఆంధ్రప్రదేశ్ వికలాంగుల ఫెడరేషన్ ప్రారంభోత్సవసభలో ప్రసంగిస్తున్న గవర్నర్ శ్రీమతి శారదాముఖర్జీ. ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ టి. సుబ్బరామిరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, ఇరిగేషన్ మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ రాజారామ్ (కుడినుంచి ఎడమకు) లను కూడా ఫొటోలో చూడవచ్చు

హుందాగా వ్యవహరించాలని పార్టీ ఎం.పిలకు శ్రీ మొరార్జీ సలహా

న్యూఢిల్లీ, నవంబరు 13— హుందాగంతో ప్రవర్తించవలసిందని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ జనతాపార్లమెంటు పక్షాలకు సలహా యిచ్చారు.

ప్రతిపక్షం రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించినప్పటికీ, "మనం అధికారపార్టీగా అనుభవం కలిగినవారి మాదిరిగా, నేర్పుతో వ్యవహరించాలని శ్రీ దేశాయ్ అన్నారు. నేడిక్కడ జనతా పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ జనతా ఎం.పి.లకు ఆయన ఆ సలహా ఇచ్చారు.

కొన్ని ప్రాంతాలలో హరిజనులపై జరిగాయని చెప్పే అత్యాచారాలను గురించి తమ ప్రసంగంలో ప్రస్తావించి అత్యాచారాలకు, మతకలహాలకు జిల్లా అధికారులను బాధ్యులను చేయాలని ముఖ్యమంత్రులందరికి మరొక హెచ్చరిక లేఖ వ్రాసినట్టు ప్రధాని చెప్పారు.

లక్నో, వారణాసిలో జరిగిన కొట్లాటలను గురించి ప్రస్తావించి, ఆ కొట్లాటలలో నష్టపోయినవారిపట్ల తమ సానుభూతిని తెలియజేశారు.

యు. జి. సి. సభ్యులచే నాగార్జునయూనివర్శిటీ సందర్శన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 13 — యూనివర్శిటి గ్రాంట్స్ కమిషన్ నియమించిన కమిటి సభ్యులు నేడు నాగార్జునవిశ్వవిద్యాలయాన్ని సందర్శించి, విశ్వవిద్యాలయం ఇంతవరకు సాధించిన అభివృద్ధిపట్ల తమ సంతృప్తిని వ్యక్తం చేశారు.

పరిశోధనల నిర్వహణకై గ్రంథాలయం, ప్రయోగశాల తదితర పరికరాల ఆవశ్యకత ఉండడం వల్ల వాటిని సమకూర్చుకోవడానికి ప్రాధాన్యం ఇవ్వాలని కమిటి సభ్యులు పేర్కొన్నారు. యు. జి. సి. సహాయం పొందడానికి పాటించవలసిన కొన్ని ఎర్రతులను అనుసరించండి, లేదిది తెలుసుకోవడానికై కమిటి నాగార్జున విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది.

ఉజ్జయిని లోని విక్రమ్ యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్. ఎం. ఎస్. సుమన్ ఈ కమిటికి అధ్యక్షుడు.

యూనివర్శిటి గ్రాంట్స్ కమిషన్‌కు చెందిన సభ్యుల బృందం నిన్న నాగార్జున యూనివర్శిటీని సందర్శించింది. ఈ బృందంలో ప్రొఫెసరు ఎస్. ఎం. సుమన్, ఢిల్లీ యూనివర్శిటికి చెందిన ప్రొఫెసరు ఆర్.వి. చోప్రా, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ సి.ఎస్. శాస్త్రి, యు.జి.సి. కార్యదర్శి శ్రీ కె. బాబా, కేంద్ర విద్యాశాఖ అదనపు కార్యదర్శి శ్రీ నరేన్ కూడ ఇతర సభ్యులు.

నాగార్జున విశ్వవిద్యాలయం అభివృద్ధి ప్రణాళికల గురించి వారు విచారించారు. యూనివర్శిటి ఆవరణలో ఇటీవల జరిపిన తవ్వకాలలో బయటపడిన బౌద్ధమతం అవశేషాలపట్ల వారు ఆసక్తి చూపించారు. బౌద్ధుల శిల్పాల గురించి ప్రొఫెసర్ ఆర్. సుబహ్మణ్యం బృందానికి వివరించారు.

యూనివర్శిటీలో ప్రవేశపెట్టాలని ప్రతిపాదించిన కొత్త కోర్సుల వివరాలు గురించి బృందం శాఖాధిపతులతో చర్చించింది. వారి ఎత్తికలను గురించి ప్రణాళికలు సమర్పించవలసిందిగా కోరింది. ప్రస్తుతం బోధిస్తున్న కోర్సులను పునర్వ్యవస్థీకరించడం గురించి, స్థానిక ప్రయోజనాలకు అనుగుణంగా కొత్త కోర్సులను అభివృద్ధిపరచడం గురించి సలహాలు ఇవ్వాలనికూడా కోరింది.

విశ్వవిద్యాలయం అభివృద్ధికై యు. జి. సి. నిధులకోసం ఆశతో ఎదురుచూస్తున్నామని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ బాలయ్య యు. జి. సి. బృందానికి చెప్పారు. హాస్టళ్ళ, క్వార్టర్ల ఆవశ్యకతను ఆయన వారికి వివరిస్తూ, నిధులు వెంటనే విడుదల చేయవలసిందిగా కోరారు.

బృందం విశ్వవిద్యాలయానికి సందర్శించిన ఇతర విద్యా సంబంధమైన విషయాల గురించి శ్రీ బాలయ్య రిజిస్ట్రార్ శ్రీ కె. శ్రీనివాసరావు, ప్రొఫెసర్లతో చర్చించారు.

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి 15 ఏళ్ల బృహత్ప్రణాళిక రూపకల్పన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీశైలం, నవంబరు 13— శ్రీశైలం వద్ద కృష్ణానదిపై ఇప్పటివల్లివద్ద మరొక జల విద్యుత్ కేంద్రాన్ని నిర్మించనున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు ప్రకటించారు.

దిగువ పెన్నేరు జల విద్యుత్ ప్రాజెక్టు మూడవ యూనిట్‌ను నేడు ముఖ్యమంత్రి జాతికి అంకితం చేశారు.

విద్యుచ్ఛక్తి, నీటి పారుదల పరిశ్రమల రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటించారు. రాష్ట్రం సత్వరాభివృద్ధికి, అపారంగావున్న వనరుల సద్వినియోగానికి, మరింతగా ఉపాధి అవకాశాల కల్పనకు వీలుగా ఈ బృహత్ప్రణాళికను ఆమోదించవలసిందిగా కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో మూడున్నరేళ్ళుగా విద్యుదుత్పాదక పాటవం కేవలం ఆరు వందల మెగావాట్లు వుండేదని, ఈ విషయమై అనేక చర్యలు గైకొనడంద్వారా ప్రస్తుతం వెయ్యి మెగావాట్లకు చేరుకున్నదని ఆయన అన్నారు. వచ్చే మార్చినాటికి 1[illegible] వందల మెగావాట్ల విద్యుదుత్పాదక పాటవాన్ని సాధించాలనేది ప్రస్తుతం తమ లక్ష్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

పనకు రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జి. రాజారాం అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఆరవ ప్రణాళికాంతానికి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి మూడువేల మెగావాట్లకు మించగలదని, రాష్ట్రం అభివృద్ధికి విద్యుచ్ఛక్తి గీటురాయి వంటిదని విద్యుచ్ఛక్తి కొరత తీరడంతో మన రాష్ట్రంలో వివిధ పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రేతరులు ముందుకు వస్తున్నారని అన్నారు.

మూడు నెలల కొకటిగా శ్రీశైలంలో 110 మెగావాట్ల యూనిట్లను ప్రారంభించగలమని, మునుగూరులో వెయ్యి మెగావాట్ల థర్మల్ కేంద్రం, రామగుండంలో సూపర్ థర్మల్ కేంద్రం చేపట్టే ఆలోచనలు కొనసాగుతున్నాయని శ్రీ వెంగళరావు వెల్లడించారు.

రామగుండం కేంద్రం విషయమై పరిశీలనకు ప్రణాళిక బ్యాంకి బృందం త్వరలోనే రానున్నదని ఆయన తెలిపారు.

ఇప్పటివల్లి వద్ద రెండు వేల మెగావాట్ల విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని నిర్మించి, ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తిని మనం, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ మనుంగా పంచుకునే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రధాని నివాసం ఎదుట కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ధర్నా

న్యూఢిల్లీ, నవంబర్ 13— తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి తాము కోరుతున్న విధంగా తమకు గత పెన్షనర్లు నుంచి బకాయివున్న కరువుభత్యం చెల్లించాలని ఒత్తిడి చేయడానికై కొన్ని వందల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు నేడు తమ కుటుంబ సభ్యులతో వచ్చి ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నివాస భవనం ఎదుట రోజంతా సామూహిక ధర్నా నిర్వహించారు.

కేంద్రీయ సచివాలయ కర్మచారి సంఘం ఈ ధర్నాను నిర్వహించింది. సంఘం నాయకుల ప్రతినిధివర్గం ఒకటి ప్రధానిని కలుసుకొని, ప్రభుత్వోద్యోగుల తరఫున కోర్కెల వినతిపత్రాన్ని సమర్పించింది. తాను ఈ విషయమై సానుభూతితో పరిశీలిస్తానని శ్రీ దేశాయ్ వారికి హామీ ఇచ్చినట్టు నే డిక్కడ వెలువడిన పత్రికా ప్రకటన పేర్కొన్నది.

దక్షిణాదిలో ఎన్నికల ప్రచారం ఉధృతికి జనతాపార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 13—జనతాపార్టీ దక్షిణమండలం ఎన్నికల ప్రచార సంఘం నే డిక్కడ సమావేశమై, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో పార్టీ నిర్మాణ వ్యవహారాలలో, ఎన్నికల ఏర్పాట్లలో ఇంతవరకు సాధించిన పురోగతిని సమీక్షించింది.

సమావేశానికి శ్రీ ఎస్ ఎం జోషి అధ్యక్షత వహించారు. పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శులు శ్రీ జగ్‌జీవన్‌రామ్, శ్రీ జార్జి ఫెర్నాండెజ్, శ్రీ మధుదండవతే, శ్రీ మోహన్ ధారియా, శ్రీ పి రామచంద్రన్ కూడా సమావేశానికి హాజరయ్యారు.

ఎన్నికల ఏర్పాట్లు తీవ్రతరం చేయాలని పార్టీ నాయకుల పర్యటనలను ఏర్పాటు చేయాలని కమిటీ నిర్ణయించింది.

కర్ణాటక జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ దేవెగౌడ్ ప్రధానకార్యదర్శి శ్రీ రామకృష్ణయ్య తమ నివేదికలు సమర్పించారు. మండల్‌లలో పార్టీ బలపడుతోందని పేర్కొనడం వల్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికలలో అక్రమాలు చేయడానికి ప్రయత్నం అధికారులను శ్రీ దేవరాజ్ అర్స్ ప్రభుత్వం పెద్ద ఎత్తున బదిలీచేస్తున్నదని వారు ఆరోపించారు.

అర్స్ వర్గం సమీకరించిన సంఘవ్యతిరేక శక్తులు శాంతియుత ప్రదర్శకులపై దాడిచేయడంవల్ల ఒక యువకుడు మరణించాడని వారు ఆరోపించారు. వాణిజ్య శాఖ మంత్రి శ్రీ మోహన్ ధారియా కారుపై కూడా వారు దాడి చేశారని తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రధానకార్యదర్శి శ్రీమతి లక్ష్మీకాంతమ్మ మాట్లాడుతూ, నక్సలైట్లని చెప్పేవారిపై వెంగళరావు మంత్రివర్గం జారీచేసిన అత్యాచారాలను గురించి రాష్ట్రంలోని ఐక్యసంఘాలు యిప్పుడు ఎక్కువ తెలుసుకొంటున్నాయని, అందువల్ల ఆ వర్గాలలో మంత్రివర్గంపట్ల విశ్వాసం అపనమ్మకానికి దారితీసిందని వారు తెలియజేశారు.

మహారాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ వన్నాలాల్ సురానా మాట్లాడుతూ, ఏ డజ్జన్ రివిలిక్స్ పార్టీ (రెండు గ్రూపులతో) పోటీపడ్డా కాంగ్రెసుతో ఒక అవగాహనకు రావడంలో సాధించిన పురోగతి గురించి తెలియజేశారు.

విజయవాడలో లారీ ఢీకొని ఒకని మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 13— ఇరుకుగా వుండే మ్యూజియం రోడ్డు-ఏలూరు రోడ్డు కూడలిలో నేటి పొయింత్రం లారీ ఢీకొనగా 40 ఏళ్ళ యర్రంశెట్టి గోపాలరావు మరణించారు.

శ్రీ గోపాలరావు గన్నవరం తాలూకా వేంపాడుకు చెందినవారు, తాపీ మేస్త్రీగా పనిచేస్తున్నారు. ఆయనకి భార్య, ముగ్గురు పిల్లలు వున్నారు.

పోలీసులు దర్యాప్తు జరిపారు. సబ్జడ్జి ఎస్ పి శ్రీ కె వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎన్. శేషగిరిరావు దర్యాప్తు చేస్తున్నారు.

8 కోట్ల మేరకు గుంటూరు కేంద్ర సహకార బ్యాంకిచే బుణాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు నవంబర్ 13— గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకి ఇంతవరకు ఎనిమిదికోట్ల రూపాయల మేరకు బుణాలు మంజూరుచేసిందని, ఈ ఏడాది పంటకాలం ఆఖరులోగా 10 కోట్లరూపాయల బుణాల మంజూరును సాధించాలన్నదే బ్యాంకి లక్ష్యమని బ్యాంకి ఛైర్మన్, పార్లమెంటుసభ్యుడు శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు తెలియజేశారు.

శ్రీ సత్యనారాయణ నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, రాష్ట్ర సహకార సంఘం రిజిస్ట్రార్ తెనాలి కేంద్ర సహకార బ్యాంకికి ఈ ఖరీఫ్ పంట కాలానికి ఆరు వందల లక్షల రూపాయల బుణాల మంజూరు లక్ష్యాన్ని నిర్దేశించారని అన్నారు.

కేంద్ర సహకార బ్యాంకి ఎనిమిది వందల లక్షల రూపాయల బుణాల మంజూరుకై రిజర్వ్ బ్యాంకి అనుమతి కోరగా, క్రిందటి ఏడాది బుణాల బకాయిలతోపాటు మరొక వంద లక్షల రూపాయల పరిధిని పరిమితి మేరకే రిజర్వ్‌బ్యాంకి అనుమతించిందని ఆయన అన్నారు.

పెట్టెందరు నెలాఖరునాటికి ముగిసిన అయిదు నెలల కాలంలో కేంద్ర సహకార బ్యాంకి దాదాపు రెండువందల లక్షల రూపాయలు బుణాలు మంజూరు చేసిందని శ్రీ సత్యనారాయణరావు అన్నారు.

110 లక్షల రూపాయలమేరకు బుణాల మంజూరు దరఖాస్తులు 22 లక్షల రూపాయలమేరకు ఎరువుల పంపిణీకి సంబంధించిన దరఖాస్తులు బ్యాంకి ఆమోదానికై ఎదురుచూస్తూ, నిధుల కొరత కారణంగా నిలిచిపోయివున్న కీలక తరుణంలో 15 రోజులబాడు బ్యాంకి నూతన యాజమాన్య వర్గం అధికారం చేపట్టిందని ఆయన అన్నారు.

కరచిన నెలాఖరుతో పంటకాలం ముగుస్తుండడంతో వ్యవసాయపు పనులకై బుణాలు మంజూరు చేయవలసిందిగా ఒకవైపు, ఎరువులు కొనుగోలుకై మంజూరు చేసిన "పేమెంటు ఆర్డర్ల"కు డబ్బుచెల్లింపు వలసిందిగా మరొక వైపు రైతులు ఒత్తిడి చేస్తుండడం వల్ల బ్యాంకి యాజమాన్య వర్గం ముఖ్యమంత్రిని, రాష్ట్ర సహకార బ్యాంకిని అదనపు నిధులకై అర్థించిందని ఆయన అన్నారు.

అపెక్స్ బ్యాంకి అదనంగా 75 లక్షల రూపాయలు సమకూర్చడానికి అంగీకరించిందని, ఆ మొత్తంతో 75 లక్షల మేరకు కొత్తగా బుణాలు మంజూరు చేయడం, బకాయివున్న ఎరువుల కొనుగోలు "పేమెంట్ ఆర్డర్స్"కు డబ్బు చెల్లించడం సాధ్యమైందని శ్రీ సత్యనారాయణరావు పేర్కొన్నారు. ఇదంతా కేవలం 15 రోజులలో పూర్తిచేయడం జరిగిందని ఆయన అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు మార్క్సిస్టు-లెనినిస్టుల మద్దతు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 13— వెంగళరావు మంత్రివర్గాన్ని వెంటనే భర్తరఫ్ చేయాలని కోరుతూ ఈ నెల 23 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బంద్ అమలుపరచవలసిందని జనతా పార్టీ, మార్క్సిస్టు పార్టీలు వయుక్తంగా ఇచ్చిన పిలుపుకు మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీ తరపున శ్రీ మాదల నారాయణస్వామి తమ మద్దతును ప్రకటించారు.

త్వరలో రాష్ట్ర ప్రజలు అసెంబ్లీఎన్నికలలో పాల్గొనవున్నట్టు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు 30 సంవత్సరాల కాంగ్రెసు ఎరిపాలన భూస్వాములు, పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాదులు, తమ ప్రయోజనాల కోసం మన దేశాన్ని వినియోగించుకొనేటట్టు చేసిందని, లంచగొండితనం, అవమర్యాత దేశంలో వైరవిహారం చేశాయని, ధరలు ఆకాశాన్నంటాయని ఆయన తెలియజేశారు.

ప్రజాస్వామ్య హక్కులూ, పౌరహక్కులు క్రూరంగా అణచివేసిందని ఆయన అన్నారు. గత పార్లమెంటు ఎన్నికలలో పానిజంను ఓడించి, దేశ ప్రజలు జనతా పార్టీని అధికారంలోకి తెచ్చారని ఆయన చెప్పారు. జనతాపార్టీ చేసిన ఎన్నికల వాగ్దానాలపై ఆధారపడి ప్రజలు ఎన్నో త్రిమతాలను పెంచుకున్నారని, కాగా ప్రజాస్వామ్య హక్కుల పునరుద్ధరణ మినహా మిగిలిన వాగ్దానాలను నెరవేర్చడంలో జనతా పార్టీ విఫలమయిందని ఆయన తెలిపారు. జనతా ప్రభుత్వం భూపంపకాలజటిలవిషయం అనలు ప్రస్తావించడం లేదని ఆయన విమర్శించారు. అంతరంగిక భద్రతా చట్టాన్ని, అసమ్మతివాదులపై 42 రాజ్యాంగ సవరణను రద్దుచేయడానికి జనతా ప్రభుత్వం అంగీకరించడం లేదని ఆయన చెప్పారు.

పేద ప్రజల సమస్యలను ఎదుర్కొనడానికి అన్ని శక్తులు సమైక్యం కావలసిన అవసరం ఏర్పడిందని, అన్ని ప్రజాస్వామ్య, అభ్యుదయ శక్తులు ఏకమై వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కనీస కార్యక్రమంతో పోటీ చేయవలసిందని ఆయన కోరారు.

పండిట్ నెహ్రూకు శ్రీ బ్రహ్మానందరెడ్డి నివాళులు

న్యూఢిల్లీ, నవంబర్ 13— "దేశ ప్రగతికి పునాదులువేసిన నాయకుడు, రాజకీయవేత్త శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ" అని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె బ్రహ్మానందరెడ్డి అభివర్ణించారు.

శ్రీ నెహ్రూ 80వ జయంతి సందర్భంగా తాను పంపిన సందేశంలో శ్రీ రెడ్డి ఈ క్రింది విధంగా పేర్కొన్నారు. "దేశ ప్రగతికి సుస్థిర పునాదులు వేసిన ప్రసంగ శాంతికై నిర్విరామంగా కృషి చేసిన, తన ప్రజలను అత్యంత ప్రేమతో సంభవించిన ఇరవైయవ శతాబ్దపు మహా నాయకుడు రాజకీయవేత్త పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 88 వ జయంతి సందర్భంగా ఆయన స్మృతికి నేను గౌరవపురస్సరంగా నివాళులు సమర్పిస్తున్నాను. ఆయన స్మృతి చిరస్థాయిగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను."

ఎ. ఐ. సి. సి. రిక్విజిషన్ ప్రతిపాదన

రాజీ ప్రయత్నాల దృష్ట్యా కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో చర్చ వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 13-రాజకీయ దర్పణానికి జరుగుతున్న ప్రయత్నాలదృష్ట్యా కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ వై. బి. చవాన్ పార్లమెంటరీ పార్టీ వర్షపాత్ర సమావేశంలో రిక్విజిషన్ ప్రతిపాదనపై చర్చను వాయిదా వేశారు.

ఆ ప్రతిపాదనపై రేపు వర్షపాత్ర సమావేశం చర్చజరపాలని నేడు జరిగిన పార్లమెంటరీపార్టీ కార్యవర్గసమావేశంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ కోరారు. రిక్విజిషన్ ప్రతిపాదన పార్టీకి అవారమైన నష్టాన్ని కలుగజేసిందని ఆయన అభిప్రాయపడ్డారు.

రిక్విజిషన్ సమస్య సామరస్యపూర్వకంగా వారం, పది రోజులలో పరిష్కారం కాకపోతే సర్వసభ్య సమావేశంలో చర్చకు అనుమతిస్తానని శ్రీ చవాన్ కార్యవర్గానికి చెప్పినట్టు తెలుస్తున్నది. అందరికీ ఆమోదయోగ్యమైన రాజకీయ అవకాశం వుందని సూచనప్రాయంగా ఆయన చెప్పి ఆ విషయంపై చర్చను ప్రస్తుతానికి వాయిదా వేసినట్టుకూడా తెలుస్తున్నది.

రిక్విజిషన్ ప్రతిపాదనపట్ల తన అందోళనను వ్యక్తంచేసి దాదాపు సి. పి. ఐ ఖండించాలని శ్రీ చవాన్‌కు వ్రాసిన లేఖలో శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ కోరారు. రిక్విజిషన్ లేఖను అర్థాంతరంగా రాజ్యసభలో కాంగ్రెసు నాయకుడు శ్రీ కమలాపతి త్రిపాఠికి సమర్పించడంవల్ల పార్టీ ప్రతిష్ఠ దెబ్బతిన్నదని శ్రీ సూర్యనారాయణ అభిప్రాయపడ్డారు.

కాంగ్రెసు అధ్యక్షులు కావడంపట్ల తనకు ఆసక్తి లేదని శ్రీమతి గాంధీ స్పష్టం చేసిన తరువాత రిక్విజిషన్‌పట్ల ఏమి ప్రయోజనం కలుగుతుందో తాను అర్థం చేసుకోలేకపోతున్నానని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు.

ఇదిలావుండగా, శ్రీమతి గాంధీ మద్దతుదారులు శ్రీ ఎ. ఆర్. అంటూలే నివాస భవనంలో సమావేశమై ఎరిపిడిన సమీక్షించారు. సి. పి. ఐ. కార్యవర్గ సమావేశంలో శ్రీ చవాన్ యిచ్చినట్టు చెప్పే హామీని వారు సమీక్షించారు.

ఆ సమావేశానికి ఇందులోపాటు శ్రీ ఎ. పి. శర్మ, శ్రీమతి ఎం. చంద్రశేఖర్, శ్రీ ఎబిద్ ముఖర్జీ, శ్రీమతి తారకేశ్వరీ సిన్హా, శ్రీ ఆర్. ఎస్. లాలర్ యూనివ్ వున్నారు.

ప్రభుత్వంపై పార్లమెంటు పూర్తి అజమాయిషీ

స్పీకర్ సూచనపట్ల సి. పి. ఐ. హర్షం

న్యూఢిల్లీ, నవంబర్ 13-ప్రభుత్వంపై పార్లమెంటు అజమాయిషీ మరింత సమర్థంగా చేయడానికి స్పీకర్ చేసిన కొన్ని సూచనలను కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నేడు చర్చించింది.

రేపటినుంచి పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్న సమయంలో స్పీకర్ కె ఎస్. హెగ్డే పార్లమెంటులోని వివిధ పార్టీల నాయకుల సమావేశంలో వెల్లడించిన సూచనలను కార్యవర్గానికి తెలియచేయడం జరిగింది.

సమావేశం అనంతరం పార్టీ ప్రతినిధి ఒకరు విలేకరులతో మాట్లాడుతూ, స్పీకర్ అభిప్రాయాలపట్ల కాంగ్రెసుపారి హరం వెలిబుచ్చినట్టు, దానికి అనుగుణంగా ఆ సూచనలను సమీక్షించడానికి చిన్న సంఘాన్ని ఏర్పాటుచేయాలని కార్యవర్గం నిర్ణయించినట్టు తెలియజేశారు.

పాపులర్ సంస్థ సభ్యులకు సూచన పత్రాల బహూకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నిజామాబాద్, నవంబరు 13— పాపులర్ హాస్పిటల్ రజతోత్సవం మొన్న సంస్థ ఆవరణలో వైభవంగా జరిగింది. ప్రముఖ వక్తలకారులు, సమర్థకుడు శ్రీ సూర్యనారాయణ సంజీవరావ్ సభకు అధ్యక్షత వహించారు.

వార్షికోత్సవం సందర్భంగా సంస్థ ఉద్యోగులు వారి కుటుంబాలవారు 600 మందికి సూచన పత్రాలు బహూకరించారు. వాస్తవిక ఉస్మానియా యూనివర్శిటీ శ్రీ గోపాలరావు లాడం రచయిత శ్రీ ఎస్. ఎస్. రావు ప్రసంగించారు. సంస్థ అభివృద్ధిపోటు ఉద్యోగుల సంక్షేమానికోసం కృషి చేస్తున్నందుకు అధనేత శ్రీ చుక్కపల్లి పిచ్చయ్యను పత్రికలు అభినందించాయి.

తొలుత శ్రీ పి. పెంకయ్యనాయుడు స్వాగతం పలికారు. ఆంధ్ర నాటక కళా సమితి కార్యదర్శి శ్రీ కర్నాటి లక్ష్మీనరసయ్య అతిథులను పరిచయం చేశారు. శ్రీ చుక్కపల్లి పిచ్చయ్య తమ సంస్థ అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలను స్థూలంగా వివరించారు. ఉద్యోగులు అభివృద్ధి రూపాయలు పొదుపు చేసుకున్నట్టు ఆయన చెప్పారు.

"ఇండో-సోవియెట్ మైత్రికి పునాదులు వేసిన నెహ్రూ"

శ్రీ వాజ్‌పాయి నివాళులు

న్యూఢిల్లీ, నవంబర్ 13 — ప్రపంచ శాంతికై అంకితమైన విదేశీ విధానంలో ఇండో-సోవియెట్ మైత్రి ప్రధానాంశమని ఇండియా ప్రభుత్వ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గుర్తించారని విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయి అన్నారు.

శ్రీ వాజ్‌పాయి నే డిక్కడ సోవియెట్ ల్యాండ్ నెహ్రూ అవార్డు ప్రదానోత్సవ సభలో ప్రసంగిస్తూ, ఇండో-సోవియెట్ మైత్రికి నెహ్రూ పునాదులు వేశారని, కడచిన మూడు దశాబ్దాలలో ఆ మైత్రి శాస్త్ర సాంకేతికరంగాలు ఆరిక, వాణిజ్యరంగాలు, సాంస్కృతిక సాహిత్య రంగాలలో పరస్పర సహకారం అందచేసుకొనే స్థాయికి అభివృద్ధి చెందిందని శ్రీ వాజ్‌పాయి అన్నారు.

భారతమాత ఉత్తమ పుత్రులలో ఒకరైన శ్రీ నెహ్రూ స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యస

వచ్చే ఫిబ్రవరి మధ్యలో అరబ్ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం

టునిస్, నవంబర్ 14— వచ్చే ఫిబ్రవరి మధ్యలో అరబ్ రాజ్యాల శిఖరాగ్ర సదస్సు జరపడానికి అరబ్ విదేశాంగమంత్రులు అంగీకరించినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలియవచ్చింది.

అయితే, ఆమహాసదస్సు విషయంలో ఇంకా ఎట్టి నిర్ణయం జరగలేదని ఆవర్గాల వారు చెప్పారు.

పశ్చిమాసియా సమస్యపై జనీవాలో తిరిగి మహాసభ జరగనున్నదృష్ట్యా అరబ్ రాజ్యాల శిఖరాగ్ర సదస్సు త్వరలో జరపడానికి ఈజిప్టు సుముఖంగా లేదు.

ఇజ్రాయెల్ తాను ఆక్రమించిన సినాయిప్రాంతాన్ని తిరిగి తమకు అప్పగించినప్పటికి ఈజిప్టు ఇజ్రాయెల్ మధ్య యుద్ధ పరిస్థితికి స్వస్తి చెప్పబోమని ఈజిప్టు విదేశాంగ మంత్రి ఇస్మాయిల్ ఫాహిమి అరబ్ విదేశాంగ మంత్రుల సభకు హామీ ఇచ్చారు. ఇజ్రాయిల్ ఆక్రమించిన మొత్తం అరబ్ భూభాగాన్ని తిరిగిఅప్పగించి, పాలస్తీనావారికి తమ హక్కులు తిరిగి ఇచ్చేవరకు ఇజ్రాయెల్‌లో యుద్ధపరిస్థితి కొనసాగిందగలదని ఆయన అన్నారు.

పశ్చిమాసియా సంక్షోభానికి శాంతియుత పరిష్కారం కనుగొనడానికి ఈజిప్టు తన ప్రయత్నాలను కొనసాగించగలదని కూడా ఆయన అన్నారు.

ప్రెసిడెంట్ సాదత్ డమాస్కస్ పయనం

పశ్చిమాసియా సమస్యపై జనీవా శాంతి మహాసభ తిరిగి ఏర్పాటుచేయడంలో తమ వ్యూహాన్ని గురించి సిరియా ప్రెసిడెంట్ హఫీజ్-అల్- అసాద్‌తో చర్చించే నిమిత్తం ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ బుధవారంనాడు డమాస్కస్ వెడతారు.

పాలస్తీనా విమోచన సంఘటన ప్రకటన

బీరూట్, నవంబరు 14 — పశ్చిమాసియా సమస్యపై అక్టోబర్‌లో అమెరికా-సోవియట్ యూనియన్‌లు చేసిన ప్రకటన ప్రాతిపదికగా జనీవా శాంతి మహాసభకు హాజరు కావడానికి తాము సిద్ధంగా వున్నట్లు పాలస్తీనా విమోచన సంఘటన ప్రకటించినట్లు అక్కడ చెప్పారు.

ఇండియా, గుయానా దేశాల మధ్య సహకారాభివృద్ధి

కేంద్ర మంత్రి ఆశాభావం

న్యూయార్క్, నవంబర్ 14—గుయానా, ట్రినిడాడ్, టుబాగో దేశాలతో ఇండియా సాంస్కృతిక, ఆర్థికసహకారం పెంపొందగలదన్న ఆశాభావాన్ని భారత విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీసమరేంద్ర కుండు వ్యక్తం చేశారు. ఆయన ఈ రెండు దేశాలలో ఐదు రోజుల పర్యటనను ముగించారు.

భారత దేశం సహకారంతో నడుస్తున్న జౌళి కర్మాగారాలు, సైకిల్ ఫ్యాక్టరీ, పాడి పరిశ్రమ ఉత్పత్తి యూనిట్లు ఆ రెండు దేశాల ఆర్థికాభివృద్ధికి దోహదం చేయగలవన్న ఆశను ఆయన వెలిబుచ్చారు.

గుయానా రాజధాని జార్జిటౌన్‌లో ప్రధాని బర్నహామ్ శ్రీకుండుకు స్వాగతం చెప్పి, విస్తృతమైన చర్చలు జరిపారు. ఇండియా, గుయానాలు అలీనోద్యమంలో సహకరించుకుంటున్నాయి. శ్రీ కుండు గుయానా మంత్రులతో కూడా చర్చలు జరిపారు.

ట్రినిడాడ్, టుబాగో రాజధాని పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో శ్రీకుండుకు కాత్కారిక ఆధ్యక్షుడు మహాబ్ ఆరీ ప్వాగతం చెప్పారు. అక్కడ కూడా శ్రీ కుండు మంత్రులతో చర్చలు జరిపారు.

ఈ రెండు దేశాలలోనే భారతీయ సంతతి జనాభా ఎక్కువ.

విడుదలకోరుతూ పాక్ సుప్రీం కోర్టుకు భుట్టో అభ్యర్థన

లాహోర్, నవంబర్ 14 — తనను బెయిల్‌పై విడుదల చేయవలసిందిగా పాకిస్తాన్ మాజీ ప్రధాని జుల్. ఎ. భుట్టో విన్న సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఆయనపై ప్రస్తుతం హత్యారోపణతో కేసు విచారణలో వుంది.

విడుదలకై గతంలో పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరించిన సుప్రీంకోర్టు ఈ కొత్తదరఖాస్తు విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది.

గత జూలైలో సైనిక తిరుగుబాటు వదవీచ్యుతుడైన భుట్టో ఇపుడు విడుదల కోసం న్యాయస్థానాలతో పోరాడుతున్నారు. ఈ కేసులో ఆయన గెలిచి జ్యుడిషియల్ కస్టడీ నుంచి విడుదలైనప్పటికీ మార్షల్ లా అరెస్టు నుంచి తన విడుదల కోసం మరొక కేసు వేయవలసి రావచ్చు.

ఆయనను సెప్టెంబర్‌లో పోలీసులు అరెస్టు చేసిన తర్వాత మొదట బెయిల్‌పై విడుదలైనారు. అయితే ఆ తర్వాతనాలుగు రోజులకే సైనికశాసనం క్రింద ఆయనను సైన్యం తిరిగి అరెస్టు చేసింది. లాహోర్ హైకోర్టు ఆయన బెయిల్‌ను రద్దుచేసింది. ఆ రద్దును భుట్టో ఇప్పుడు సవాలు చేశారు.

ఫ్రీడమ్ సింగపోర్ కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

దిగువ పేర్కొనబడిన పనులు చేయుటకుగాను పి. డబ్ల్యు. డి, రైల్వేలు మరియు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో రిజిస్టరు కాబడిన ప్రసిద్ధి చెందిన సంస్థల నుండి దిగువ సంతకందారునిచే టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	టెండరు నెం.	టెండరు ఫారం అమ్మే తేదీ	టెండరు స్వీకరించే తేదీ	టెండరు తెరిచే తేదీ
1. రామకృష్ణాపూర్ వద్ద 1 నెంబరు "A" టైపు క్వార్టర్లు (రెండు తుస్తులది) నిర్మాణం 1,42,000/-	2,840/-	20/-	రు.	రు. ఇవ్వబడిన తేదీనుండి 12 మాసములు
2. రామకృష్ణాపూర్ వద్ద 3 నెంబరు "B1" టైపు క్వార్టర్లు నిర్మాణం 2,61,000/-	5,220/-	20/-	-డిటో-	

1. టెండరు ఫారములు తి. 5-12-1977 సా॥ గం॥ 4-00 ల వరకు అమ్మబడును.
2. టెండర్లు తి. 9-12-1977 సా॥ గం॥ 3-00 ల వరకు తీసుకొనబడును.
3. టెండర్లు తి. 10-12-1977 ఉ॥ గం॥ 10-00 లకు తెరువబడును.
4. టెండరు ఫారము ఆయా మొత్తాల నిమిత్తాలు మరియు స్పెసిఫికేషన్లతో అడిషనల్ జనరల్ మేనేజరు, డి. ఎస్. సి. కం. లిమిటెడ్ P.O బెల్లంపల్లి లేక అడిషనల్ జనరల్ మేనేజరు డి. ఎస్. సి. కం. లిమిటెడ్, రామగుండం డివిజన్స్ P. O. గోదావరిఖని వారి కార్యాలయమువద్ద అమ్మబడును. వీటిని కార్యాలయం పనిచేయు దినములందు ఉ॥ గం॥ 9-00ల నుండి సా॥ గం॥ 4-00 ల వరకు ఆ పనికి ఎదురుగా ఇవ్వబడిన మొత్తం చెల్లించి పొందవచ్చును.
5. ధరావతు అడిషనల్ జనరల్ మేనేజర్ బెల్లంపల్లి కాలరీస్, బెల్లంపల్లి లేక అడిషనల్ జనరల్ మేనేజర్, రామగుండం డివిజన్స్ పి. ఓ. గోదావరి ఖని వారి కార్యాలయమునందు నగదు లేక బాంక్ పిక్సెడ్ డిపాజిట్ రశీదు (ఎస్.సి. కం. లిమిటెడ్ కొత్తగూడెం కాలరీస్ వారికి ఎండార్సు చేయబడినవి) రూపంలో డిపాజిట్లు చేయవలెను. ఎర్నెస్టుమనీ రశీదు లేదా బ్యాంక్ పిక్సెడ్ డిపాజిట్లు రశీదు టెండరు ఫారములో జతపరచి పంపాలి. మరియు అట్లుచేసినట్లు సీల్డు టెండరు కలిగిన కవరుపై వ్రాయుకలెను. అట్లు చేయని ఎడల టెండరు నిరాకరించబడును. ఎర్నెస్టుమనీ క్రింద పెండింగులో వున్న బిల్లులను, డిపాజిట్లను పరిచేయమను అభ్యర్థనలు అంగీకరించబడవు. బ్యాంకు గ్యారంటీలు అంగీకరించబడవు.
6. దిగువ సంతకందారు ఏ టెండరునైనా పూర్తిగా లేదా పాక్షికంగా అంగీకరించు లేక ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను నిరాకరించు అధికారము రిజర్వు చేసికొనియున్నారు.
7. టెండరుతోపాటు దిగువ వాటి సమాచారం కూడా ఇవ్వాలి.
(a) టెండరుదారు లిమిటెడ్ కంపెనీయా, పబ్లిక్ లేదా ప్రైవేట్/భాగస్వామ్య సంస్థ అయితే ఆయా వాటాదార్ల పేర్లతో
(b) బ్యాంకర్ల పేర్లు మరియు చిరునామాలు
(c) ఆదాయం పన్ను శాశ్వత ఖాతా.
8. కంట్రాక్టర్లు 1970 కాంట్రాక్టు లేబర్ చట్టం (రెగ్యులేషన్ అండ్ అబాలిషన్) మరియు 1971 కాంట్రాక్టు లేబరు సెంట్రల్ రూల్సు (రెగ్యులేషన్ అండ్ అబాలిషన్) నిబంధనలకు లోబడివుండవలెను.
9. షరతులలో కూడిన టెండర్లు అంగీకరించబడవు.

కొత్తగూడెం కాలరీస్
తేదీ 1-11-1977
89 Advt/77-78

ఫర్ జనరల్ మేనేజరు

తమిళనాడు తుపాను బాధితులకు సహాయక చర్యలు ప్రారంభం

మద్రాసు, నవంబరు 14—తంజావూరు తిరుచిరాపల్లి జిల్లాలలో తుపాను, వరద బాధితులకు సహాయం కల్పించడంకొరకు రాష్ట్రప్రభుత్వం సహాయకచర్యలను ఉధృతంగా ప్రారంభించింది.

ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్ తుపాను దెబ్బతిన్న ప్రాంతాలపై మూడు గంటలసేపు విమానంలో ప్రయాణంచేసి పరిశీలించి తిరిగి వచ్చిన తర్వాత పత్రికల వారితో మాట్లాడుతూ తుపాను వల్ల కోట్లాది రూపాయల నష్టం సంభవించిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పెద్దఎత్తున సహాయపడేందుకు ముందుకు రాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఇప్పటివరకు నీడమంగళంలో గోడ కూలి ఇద్దరు మరణించినట్లు వార్తలు అందాయని, వరదనీరు తగ్గిపోయిన తర్వాత మృతుల సంఖ్య తుపానువల్ల నష్టాల గురించి అంచనా వేయడానికి వీలుంటుందని శ్రీ ఎం. జి. ఆర్. చెప్పారు. తుపానుకు గురైన ప్రాంతాలలో కమ్యూనికేషన్లు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయన చెప్పారు.

తంజావూరు జిల్లాలోని నాగూర్, నాగపట్నం పరిసర ప్రాంతాలు, తిరువారూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలు, తంజావూరు ప్రాంతం తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆయన అన్నారు.

పైడ్యులు, సమీప సేవా కార్యకర్తలతో కూడిన బృందాలు తుపాను దెబ్బతిన్న ప్రాంతాలకు సహాయపడే నిమిత్తం వెడుతున్నాయని ఆయన తెలిపారు. రాజకీయాలతో ప్రమేయంలేకుండా ఈ సంక్షోభసమయంలో సహాయపడవలసిందిగా ఆయన యువకులు, వైద్య వృత్తిలోనివారికి విజ్ఞప్తి చేశారు.

కేంద్రానికి ఎ. ఐ. ఎ. డి. ఎం. కె. నాయకునికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 14— ఎ. ఐ. ఎ. డి. ఎం. కె. పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ ఎస్. డి. సోమసుందరానికి ప్రధానికి, కేంద్ర ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేస్తూ తమిళనాడు, పుదుచ్చేరిలలో ఇటీవల తుపాను దెబ్బతిన్న ప్రాంతాలవారికి అన్ని విధాల సహాయపడవలసిందిగా కోరారు. వేలాదిమంది రైతులు, జాలరులు, గుడిశలవారు ఈ తుపానువల్ల నిర్వాసితులై బారవి, ఆహార బందులు, పరిసైతు దెబ్బతిన్నాయని శ్రీ సోమసుందరం తెలియజేశారు.

ఇటీవలి తుపాన్‌వల్ల కరూర్ వద్ద అమరావతి బ్రిడ్జి దెబ్బతిన్నట్లు దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ తెలియజేశారు.

పెక్కు చోట్ల రైల్వే లైనుకు గండ్లు పడినట్లు కూడా ఆయన చెప్పారు.

ప్రభుత్వ రవాణా సంస్థ ఫ్లీట్ సమ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు చెందిన బస్సులు వరదనీరు తగ్గిపోయిన తర్వాత మళ్లీ తుపానువల్ల నష్టాల గురించి అంచనా వేయడానికి వీలుంటుందని శ్రీ ఎం. జి. ఆర్. చెప్పారు. తుపానుకు గురైన ప్రాంతాలలో కమ్యూనికేషన్లు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయన చెప్పారు.

కేరళలో 80 మంది జాలరుల గల్లంతు

కోజికోడ్, నవంబరు 14— అరేబియా మహా సముద్రంలో చిన్న చేపల వేటకై వెళ్ళిన 80 మంది జాలరులు తుపాను వాతావరణం వల్ల జాడతెలియకుండాపోయినట్లు చిన్న రాత్రి ఇక్కడకు అందిన అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

వారితోపాటు వెళ్ళిన మరి 40 మంది చిన్న సాయంత్రం తమ పడవలతో ఒడ్డుకు క్షేమంగా తిరిగివచ్చారు. 13 మంది అరబ్ పడవలు వొక రక్షించి, ఒడ్డుకు తీసుకువస్తున్నది.

తప్పిపోయిన జాలరుల కొరకు గాలింపు చర్యలు ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టరు శ్రీ కె. టి. జాయర్ చెప్పారు. కష్టపడుతున్నట్టు చెందిన ఒక స్పీడ్ బోట్ అన్వేషణకై వెళ్ళింది. నౌకాదళం సహాయం కోరామని కూడా ఆయన చెప్పారు.

అవసరమైతే నౌకాదళం హెలికాప్టర్లను కూడా గాలింపు చర్యలలో పాల్గొంటాయి.

పాల్ఘాట్ జిల్లాలో 50 లక్షల ఆస్తి నష్టం

గత వారం సంభవించిన వరదలవల్ల పాల్ఘాట్ జిల్లాలో 50 లక్షల రూపాయల నష్టం జరిగినట్లు చిన్న తెలిసింది.

ఈ వరదల వల్ల 31 మంది మృతి చెందినట్టు కేరళ రెవిన్యూ మంత్రి శ్రీ వేలాయుధన్ చిన్న పాల్ఘాట్‌లో వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

హైదరాబాదులో 'అవేర్' సంస్థ తృతీయ వార్షికోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 14 — పల్లె పట్టణాలలోని పేద ప్రజలలో ఆత్మవిశ్వాసం కలిగించే విధంగా వారిలో సామాజిక చైతన్యం కలిగించే విధంగా "అవేర్" కార్యక్రమాలు పుండ్రాలవి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు ఉద్ఘాటించారు.

గ్రామీణ పరిశ్రమలలో చైతన్యం, సంక్షేమం కల్పించే అంతర్జాతీయ సంస్థ అవేర్ తృతీయ వార్షికోత్సవాల సందర్భంగా న్యాయమూర్తి శ్రీ సాంబశివరావు ప్రసంగిస్తూ పల్లెలలో పేదలకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు పెద్దగా అందడంలేదని, అందువల్ల "అవేర్" వంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకువచ్చి పల్లె పట్టులలో జాగృతం చేయాలని సూచించారు.

సభకు సంస్థ చైర్మన్ శ్రీ పి. కె. ఎస్. మాధవన్ అధ్యక్షత వహించారు.

రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టరు కృష్ణారావు రాష్ట్రపీఠ పాడుడల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ సి. వి. ఆర్. కె ప్రసాద్ ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజరు శ్రీ బి. ఎస్. ఎస్. రాయ్, సంస్థ చైర్మన్ శ్రీ మాధవన్ తదితరులు ప్రసంగించారు.

1974లో ప్రారంభించిన "అవేర్" కార్యక్రమాలు ప్రస్తుతం నిమ్మం, మహబూబ్‌నగర్ హైదరాబాద్ జిల్లాలలో జరుగుతున్నాయి. ఈ సంస్థలో 200మంది స్వచ్ఛంద కార్యకర్తలు వున్నారు.

తర్వాత సంస్థ కార్యదర్శి శ్రీ జి. బాబూరావు వార్షికనివేదికసమర్పించారు. మహిళా అర్థగ్రామీణులు శ్రీమతి అరుణ తొలుత స్వాగతం పలికారు.

రష్యాతో సోమాలి మైత్రి ఒప్పందం రద్దు

—క్యూబాతో దౌత్య సంబంధాల తెగతెంపులు

మొగదిషు, నవంబర్ 14— సోమాలియా సోషియలిస్ట్ యూనియన్‌తో మూడేళ్ళ క్రితం కుదుర్చుకున్న స్నేహ ఒప్పందాన్ని చిన్న రద్దు చేసుకుంది. అలాగే క్యూబాతో దౌత్య సంబంధాలనుకూడా త్రెంచుకుంది. ఈ రెండు దేశాలు ఇథియోపియాకు సైనిక సహాయం చేస్తున్నాయని సోమాలియా ఆరోపించింది. అలా చేయడం ఆఫ్రికాలో ప్రమాదకరమైన సంపర్షణలకు ప్రేరేపించడమేనని వ్యాఖ్యానించింది

పాలకవర్గమైన సోమాలి విప్లవ సోషలిస్టు పార్టీ కేంద్ర కమిటీ రోజా సమావేశం అనంతరం పై నిర్ణయాలు గైకొన్నట్లు సమాచార మంత్రి అబ్దుర్ బాసిమ్ సలాద్ హస్సన్ చెప్పారని "సోన్నా" వార్తాసంస్థ తెలియజేసింది.

సోమాలియాపై సంయుక్తంగా సైనిక దురాక్రమణకు నిర్ణయం అవుతున్నారనేది నిస్సందేహమని ఆరోపణ అన్నారు.

క్యూబా దౌత్యవేత్తలు సోమాలి విడిచి వెళ్ళడానికి 48 గంటలు గడువుఇచ్చారు. సోవియట్ సైనిక, సౌర నిపుణులు వారం రోజులలో దేశం విడిచిపోవాలని ఆదేశం చదవ జరిగింది. వారికి నౌకా వదుపాయాలు, భూమిపై కల్పించే వసతులు ఉపసంహరించారు. మొగదిషులోని సోవియట్ రాయబార కార్యాలయం నిబ్బందిని సంఖ్యను తగ్గించాలని కూడా సోమాలి ప్రభుత్వం ఆదేశించింది.

సోమాలి తూర్పు ఆఫ్రికాలోని సోషలిస్ట్ రాజ్యం. అక్కడ మూడుమంది జాలు వేల మంది సోవియెట్ సైనిక, ఇతర నిపుణులు వున్నారు

కళాశాలశాఖాధిపతుల ఉద్యోగాల తొలగింపు సమస్య

ప్రభుత్వానికి గెజిటెడ్ అధ్యాపకుల సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి"ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 14— కళాశాల విద్యలో అత్యంత ప్రేమల పాత్రను నిర్వహిస్తున్న శాఖాధిపతుల ఉద్యోగాలను తొలగించాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కు లాంచాలని ప్రభుత్వ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం కార్యదర్శి శ్రీ నారాయణ రెడ్డి ఒక విజ్ఞాపన పత్రంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమిషన్ చేతనాలను అమలుపరచడానికి నిర్ణయించినట్టు రాష్ట్ర విద్యామంత్రి గత శాసనసభ సమావేశంలో ప్రకటన చేశారని, అయితే శాఖాధిపతుల విషయంలో ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించకుండా వుండడం విస్మయం కలిగిస్తున్నదని వినతి పత్రంలో పేర్కొన్నారు.

విద్యా విషయకమైన బాధ్యతలతోపాటు వివిధ శాఖల మధ్య సమన్వయ సాధనకు శాఖాధిపతులు తోడ్పడుతున్నారని కళాశాల ప్రిన్సిపాల్స్‌కు నిర్వహణ నులువుగా వున్నదని విజ్ఞప్తి పత్రంలో వెల్లడించారు. 15 సంవత్సరాల సర్వీసు తర్వాత లెక్చరర్లకు లభించే ఒకే ఒక ప్రమోషన్ ఛాన్స్ శాఖాధిపతుల శేడర్‌ను రద్దు చేయడంవల్ల పోతుందని, ప్రస్తుతం సవరించిన యు. జి. సి. చేతనాల ప్రయోజనాలను శాఖాధిపతులు పొందాలంటే అదనంగా మరో 15 సంవత్సరాలు సర్వీసు నిర్వర్తించవలసి వుంటుందని వారు తెలియజేశారు. శాఖాధిపతుల చేతనాలను పెంచివున్నపుడు తద్వారా సంక్రమించే అదనపు వ్యయంతో కేంద్ర ప్రభుత్వం కూడా పాలుపంచుకుంటుందని ఆయన తెలిపారు.

జోర్డాన్ విమాన ప్రమాద మృతులకు లోక్‌సభ శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, నవంబర్ 14— ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి ప్రాణరక్షణకై తమ జీవితాలను త్యాగం చేసిన జోర్డాన్ విమాన ప్రమాద మృతులు అయిదుగురికి లోక్‌సభ నేడు శ్రద్ధాంజలి ఘటించింది. ఈనెల నాల్గవతేదీన జోర్డాన్ వద్ద జరిగిన విమాన ప్రమాదంలో అయిదుగురు పైమానిక దళాధికారులు మృతిచెందిన విషయం పాఠకులకు విదితమే.

వారి మృతివల్ల సంతాప సూచకంగా సభ్యులు ఒక నిమిషంసేపు మౌనంపాటించారు.

ప్రధానమంత్రి ప్రయాణిస్తున్న విమానానికి జరిగిన ప్రమాదం గురించి తొలుత స్పీకర్ శ్రీ కె. ఎస్. హెగ్డే వివరించారు. దైవ్యవివల్ల ప్రధాని, ఆయన బృందం ప్రమాదం నుంచి తప్పించుకున్నందుకు సభ హర్షం ప్రకటించింది. విమానసిబ్బంది తమ విధి నిర్వహణలో చూపిన అప్రమత్తతను, వారి దేశభక్తిని సభ ప్రశంసించింది.

అంతకుముందు క్రధాన మంత్రి సభలో ప్రవేశించగానే సభలోని అన్ని పక్షాల సభ్యులు ఆయనకు తమ అభినందనలు తెలియజేశారు.

టూరిస్టు హోటల్‌లో అగ్నిప్రమాదం

మనిలా, నవంబర్ 14—మనిలా నగరంలో ఒక పైపున పెనుతుపానుకు గురికాగా, మరొకపైపుని ఒక టూరిస్టు హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో కనీసం ఎనిమిది మంది మరణించారు. విదుపుకు విదేశీయులు ఆ మంటలలో చిక్కుకొని వుండవచ్చునని అనుకుంటున్నారు

ఈ మంటలనుంచి తప్పించుకొన్న 58 మందిని ఇతర హోటల్స్‌కు తరలించారు.

మానవులను భక్షించే మూషికాలు

లండన్, నవంబరు 14- మూషికాల బెడద నానాటికి పెరిగిపోతున్నది. వాటి కార్యకలాపాలు రోజు రోజుకు తీవ్రతరమవుతున్నాయి. సామాన్యులకే కాక ప్రభుత్వాధికారులకు, సంపన్నులకు కూడా, ఇది ఒక సమస్యగా, అందోళనకరంగా పరిణమించాయి.

హైదీ అరేబియాలోని బ్రిటిష్ రాయబారి "ఇక్కడ ఎలుకల బెడద నేను భరించలేనంటూ గగ్గోలు పెడుతున్నాడట. అయనలాగే ఆ దేశంలో వున్న అనేక మంది ఆంగ్లేయులు అందోళన చెందుతున్నారట.

హైదీ అరేబియాలోని బ్రిటిష్ రాయబారి జాన్ విల్సన్ "టైమ్స్" పత్రికకు ఒక లేఖ వ్రాస్తూ, "ఇక్కడి రాయబార కార్యాలయానికి చెందిన ఆధునిక వంటశాలలో పరిణామం తండి దొరకక. ఎలుకలు తెగింది "మానవ భక్షకులు"గా తయారవుతున్నాయని ఉద్ఘోషించారట. ఇందుకు దృష్టాంతంగా అయన ఒక ఉదంతాన్ని పేర్కొంటూ, "మొన్నరాత్రి నేను నిద్రిస్తుండగా ఒక రాకాసి ఎలుక నన్ను రెండుసార్లు కరిచింది" అని వ్రాశారు.

ఈ విషయమై అక్కడి విదేశ వ్యవహారాల కార్యాలయానికి తెలియ జేస్తే, వారు చిరునవ్వు నవ్వి ఊరుకున్నారని, ఎవ్ మాత్రం పామరుతి చూపలేదని విల్సన్ వ్రాశారు. అక్కడి ఒక అధికారి మాత్రం చాలా సింపాదిగా, "ఇక్కడ ఎలుకలు ఎట్టదానికై బోన్లలో జున్ను వాడితే, అందుకే మీ కేమి అలవెన్సు ఇవ్వరు"అని అన్నాడట. మరొక అధికారి "స్థానికంగా ఎలుకల నివారణకు ఏవో చర్యలు గైకొంటున్నా రనుకొంటాను, అయితే అనేమిటో నాకు తెలియదు" అని అన్నాడట

హాంకాంగ్ సివిల్ సర్వీస్‌కు చెందిన ఒక సీనియర్ ఉద్యోగిమాత్రం "అయ్యో పాపం! వారు పిల్లలు పెందరు. విదేశ వ్యవహారాల కార్యాలయంలో అయితే ఇందుకోసం పిల్లలు పెంచుకొరు పాపం, ఆ రాయబారి ఈ మున్కుర మూషికాల బాధ ఇలా అనుభవిస్తూనే వుండాలి కాబోలు" అని జాలి కురిపించాడట.

సంక్షిప్తవార్తలు

ఉత్తర కొరియా పార్లమెంటు ఎన్నికల ఫలితాలు

టోక్యో, నవంబర్ 14-ఉత్తర కొరియా పార్లమెంటుకు ప్రెసిడెంట్ కిమ్ ఇల్ సుంగ్‌తోసహా 579 మంది సభ్యుల ఎన్నికలు పోలింగు జరిగినట్లు పాంగ్యాంగ్ రేడియో మొన్న తెలియజేసింది. విదేశాలలో పర్యటిస్తున్నవారు మినహా. అర్హతగల ఓటర్లు నూటికి నూరుశాతం ఓటింగులో పాల్గొన్నట్టు ఆ రేడియో తెలియజేసింది.

పాన్ ఆఫ్రికన్ వార్తాసంస్థ

కంపాలా, నవంబర్ 14—దశలవారీగా పాన్ ఆఫ్రికన్ వార్తా సంస్థను ఏర్పాటు చేయాలని ఆఫ్రికన్ దేశాల సమైక్యతా సంస్థ సమాచారశాఖ మంత్రులు మొన్న ఇక్కడ నిర్ణయించారు.

ప్రధాని ఆరోగ్యానికై ఢిల్లీలో ప్రార్థనలు

న్యూఢిల్లీ, నవంబర్ 14— ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీదేశాయికి సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని కోరుతూ మొన్న ఇక్కడ ప్రార్థనా సమావేశం జరిగింది ప్రధానిదేశాయిని రక్షించడానికై తమ జీవితాలను "త్యాగం"చేసిన అయిదుగురు పైమానిక దళాధికారులకు ఢిల్లీ లోక్ సభ ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు.

ఆగ్నేయ రైల్వే

ఎంప్లాయిమెంట్ నోటీసు నెం. P/R&R/77/SCT/3

దిగువ ఉద్యోగములకు షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తరిగితి అభ్యర్థుల నుండి ప్రత్యేకముగా దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. అప్రెంటిస్ మెకానిక్స్ (డిప్లొమా హోల్డర్లు) : మెకానికల్ డిపార్టుమెంటులో (యస్. పి-4×యస్. టి-6) జీతం రు. 425-700 (ఆర్. యస్.) వయస్సు : 17 నుండి 28 సంలు, అర్హత : యల్. యమ్. ఇ. (స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఇంజనీరింగు మరియు టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు చెందిన) శిక్షణ : 2 సంలు. స్టయిపండ్ రు. 380-12-392 నెలకు మరియు రు. ఏ. సెక్యూరిటీ డిపాజిట్టు రు 50/-
2. అప్రెంటిస్ బ్లాక్ స్మిత్ అండ్ ఫిట్టర్లు (ఇంజనీరింగు పట్టభద్రులు) : స్మిత్ మరియు ఫిట్టరు-కం, డిపార్టుమెంటు (యస్.పి.సి.-3 మరియు యస్. టి-2) జీతం రు. 550-750 (ఆర్. ఎస్.) వయస్సు: 20 నుండి 30 సంలు. అర్హత : గుర్తించబడిన విశ్వవిద్యాలయం యొక్క ఎలక్ట్రికల్/మెకానికల్/ఎలక్ట్రానిక్స్/కమ్యూనికేషన్‌లో డి. ఈ రంగాలలో పీట్టు అనుభవంకలవారికి అదనపు ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది శిక్షణ 12 నెలలు. స్టైపెండ్ రు. 550/-నెలకు మరియు డి. ఏ. సెక్యూరిటీ డిపాజిట్లు రు. 100/-
3. అప్రెంటిస్ టెలికం ఇన్‌స్పెక్టర్లు, గ్రేడ్ II (ఇంజనీరింగు పట్టభద్రులు) : స్మిగ్నల్ మరియు టెలికం డిపార్టుమెంటులో (యస్. పి-3 మరియు యస్.టి.-2) జీతం రు 550-750 (ఆర్. ఎస్) వయస్సు: 20 నుంచి 30 సంలు. అర్హత; గుర్తించబడిన విశ్వవిద్యాలయంకు చెందిన ఎలక్ట్రికల్ ఇంజనీరింగు /టెలికం/ లేదా ఎలక్ట్రానిక్స్‌లో డిగ్రీ. ఎలక్ట్రికల్ ఇంజనీరింగుకల అభ్యర్థులులైన కమ్యూనికేషన్, వైర్‌లెస్ కమూనికేషన్ ప్రత్యేక పట్టభద్రులు కలిగివుండాలి. శిక్షణ : 12 నెలలు. స్టయిపండ్ రు. 550/- నెలకు మరియు డి. ఏ. సెక్యూరిటీ డిపాజిట్ రు. 100/-.
4. ఎలక్ట్రికల్ డిపార్టుమెంటులో ట్రైనీ టార్టమన్: (యస్. పి.-3 మరియు యస్. టి.-10) జీతం రు. 425-700 (ఆర్.యస్) వయస్సు:20 నుండి 30 సంవత్సరాలు అర్హత యల్. ఇ ఇ. (స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఇంజనీరింగు మరియు టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు చెందినది) శిక్షణ: 12 నెలలు. స్టయిపండ్ రు. 380/-నెలకు మరియు డి. ఏ. సెక్యూరిటీ డిపాజిట్టు రు. 100/-
5. ట్రైనీ టార్టమన్ (ప్రింటింగ్ ప్రెస్): స్టోర్సు డిపార్టుమెంటులో (యస్. టి.-1) జీతం: రు. 425-700 (ఆర్. యస్) వయస్సు : 18 నుండి 30 సంలు, అర్హత : (i) మెట్రిక్ లేదా దానికి సమానమైనది (ii) ప్రింటింగ్ టెక్నాలజీలో 3 సంలు కోర్సులో స్టేట్ డిప్లొమో లేదా ఆల్ ఇండియా సర్టిఫికెట్. శిక్షణ : 2 సంలు. స్టయిపండ్ రు. 380 - 392/- సెక్యూరిటీ డిపాజిట్టు రు. 100/-.
6. అప్రెంటిస్ బ్లాక్ స్మిగ్నల్ ఇన్‌స్పెక్టర్ గ్రేడ్-III : స్మిగ్నల్ మరియు టెలికం డిపార్టుమెంటులో (1 యస్. టి. మాత్రమే) జీతం రు. 425-700 (ఆర్. యస్.) వయస్సు : 18 నుండి 30 సంలు. అర్హత : గుర్తించబడిన సంస్థకు చెందిన ఎలక్ట్రికల్ / ఎలక్ట్

నాగార్జునసాగర్ క్రింద ఖమ్మం జిల్లాలో 3.5 లక్షల ఎకరాల సాగు

ఖమ్మం, నవంబర్ 14—ఖమ్మంజిల్లాలో నాగార్జునసాగర్ కింద మూడున్నర లక్షల ఎకరాల భూమి సాగవుతుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడి తెలియజేశారు.

రోజుకు 12వేల టిన్నర్లపాలను విల్వ చేయగల ఖమ్మం పాడిపరిశ్రమ కేంద్రానికి ముఖ్యమంత్రి ఇవాళ ఉదయం ఇక్కడి ప్రారంభోత్సవం చేశారు. ఈ కేంద్రం నిర్మాణానికి 51లక్షల రూపాయలు ఖర్చు అయింది పాడిపరిశ్రమ, కోళ్ళ పెంపకం వంటి అనుబంధ వృత్తులను చేపట్టే గ్రామీణులు తమ ఆదాయాన్ని పెంచుకోవాలని ఆయన కోరారు.

కిన్నెరసానిపై వంతెనకు శంకుస్థాపన

కిన్నెరసాని నదిపై పినపాకవద్ద 20 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించే వంతెనకు నేటి ఉదయం ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ వంతెన పొడవు 240 మీటర్లుంటుంది. మణుగూరు గనుల నుంచి బొగ్గును రవాణా చేయడానికి ఈ వంతెన బాగా ఉపయోగపడుతుంది

పెనుబల్లిలో 30 పడకలతో నిర్మించిన వైద్యశాల భవనం

పెనుబల్లి గిరిజన ప్రాంతానికి పెద్ద వైద్యశాల

హైదరాబాద్, నవంబరు 14—ఖమ్మం జిల్లాలోని గిరిజన ప్రాంతంలో పెనుబల్లి అనే గ్రామం వుంది. దీని చుట్టూ దాదాపు వందకు గ్రామాలు వున్నాయి. వాటి మొత్తం జనాభా సుమారు 50 వేలు. వారిలో గిరిజనులు ఇరవై వేలమందిదాకా వున్నారు. వారు మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్నారు వైద్య సౌకర్యాలు లేవు. ఏ కొద్దిపాటి జబ్బు చేసినా చికిత్స కావాలంటే పేదప్రజలు ఎంతో దూరం వెడితేగాని అది లభించదు.

పెనుబల్లిలోని హామీ పామింగ్ ఆసోసియేషన్ ప్రజల ముఖ్యావసరాన్ని గుర్తించింది. ప్రజల నుంచి విరాళాలు వసూలు చేయడంద్వారా ఆసుపత్రి భవనాన్ని నిర్మించడానికి అది సంకల్పించింది.

పెనుబల్లిలోని రైతులు ఉత్సాహవంతులై ఎనిమిది ఎకరాల భూమిని దానంచేశారు మరి ఏడెకరాల భూమిని 30 వేల ఖర్చుతో ఆసోసియేషన్ సేకరించింది.

పెనుబల్లి ప్రాంతంలో వైద్య సౌకర్యాలను ఇతోధికం చేయవలసిన అవసరాన్ని దాతలు కూడా గుర్తించారు.

ప్రముఖ సినీనటి కుమారి వాణిశ్రీ ఇందుకోసం ఫామిలీ పామింగ్ కమిషన్‌కు రు లక్ష రూపాయలను విరాళంగా ఇచ్చింది. అలాగే విజయ్ ట్రస్టు కూడా మరొక లక్ష దానం చేసింది. మొత్తం పన్నెండు లక్షల ఖర్చుతో ఆసుపత్రి భవనాన్ని నిర్మించారు. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని "30 పడకలు గల ప్రభుత్వ వైద్యశాల"గా మార్చింది ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు ఈ ఆసుపత్రికి ప్రారంభోత్సవం చేశారు.

వర్గీకృత ప్రకటన

ఎత్యుకేషనల్

ఆంధ్రా యూనివర్శిటీ
యూనివర్శిటీ కోర్సులకు ప్రవేశంలో నోటిఫికేషన్

ఆంధ్రాయూనివర్శిటీవారి యాజమాన్యం క్రింద కాకినాడవద్ద ఈ విద్యా సంవత్సరం అనగా 1977-78 లో ప్రారంభించబడి దిగువ వివరించిన పోస్టు – గ్రాడ్యుయేట్ కోర్సులలోనికి ప్రవేశంకు దరఖాస్తులు కోరబడు చున్నవి.

కోర్సులు:

(i) ఎమ్. ఏ. ఇంగ్లీషులో

(ii) ఎమ్ ఏ. పొలిటిక్స్ మరియు పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ (ఇంటిగ్రేటెడ్ కోర్సు)

ప్రవేశంకు అర్హత:

కోర్సు	అర్హత
ఎమ్.ఏ. ఇంగ్లీషు (2వంటు)	బి.ఏ లేదా బి ఎస్.సి. లేదా బి. కాం
ఎమ్.ఏ పొలిటిక్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (2వంటు)	పొలిటిక్స్ లేదా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లలో ఒకటి మెయిన్ లేదా యాప్షిలీలతో బి.ఏ లేదా బి.జి.యల్ లేదా బి. యల్.
(ఇంటిగ్రేటెడ్ కోర్సు.	

దరఖాస్తు పారంలు ప్రాంక్టిపాల్ ప్రిన్సిపాల్, యూనివర్శిటీ కాలేజి ఆఫ్ ఆర్ట్స్, కామర్సు మరియు లా, ఆంధ్రా యూనివర్శిటీ, విశాఖపట్నం—530003 వారి నుండి ఒక రూపాయి వగదు ప్రిన్సిపాల్ కార్యాలయంలో చెల్లించి గాని లేదా ఒక రూపాయకు క్రామచేయబడిన పోస్టలు ఆర్డరు రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్శిటీ వారిపేర ఆంధ్రా యూనివర్శిటీ పోస్టాఫీసు వారి లేక వద్ద చెల్లింపబడునట్లు దానితోపాటు 8 సెం మీ × 26 సెం మీ సైజుగల స్వంత చిరునామా మరియు ఏబైఅయిదు పైసల విలువగల స్టాంపులు అంటించిన కవరులో దాఖలు పరచి పొందవచ్చును

పూర్తిచేయబడిన దరఖాస్తులు ప్రిన్సిపాల్ యూనివర్శిటీ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ కామర్సు అండ్ లా, విశాఖపట్నం-530003 వారికి మాత్రమే 21 నవంబరు, 1977 (నవంబరు ఇరవైఒకట) సోమవారం లోగా చేరునట్లు దాఖలు పరచాలి

వాలేరు 5-11-1977 ఏహెచ్. శ్రీరామమూర్తి I/C రిజిస్ట్రార్

షెడ్యూల్‌కులాల హక్కుల పరిరక్షణ సంఘం నిరసనదినం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, నవంబరు 14—షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో సమావేశం మొన్న ఇక్కడ శ్రీ బి. ప్రేమానందం అధ్యక్షతనజరిగింది.

సమావేశానంతరం ఖమ్మం జిల్లా షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం కార్యదర్శి శ్రీ ఎం. ఆనంతరాములు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కొత్తగూడెంలో ధర్మల్ కేంద్రంలో కార్మికులు బర్తీ చేసేటప్పుడు షెడ్యూల్డు కులాల వారికి ఉద్యోగాలలో 14శాతంరిజర్వేషన్లను అమలు జరపడంలో కొత్తగూడెం థర్మల్ విద్యుత్కేంద్రం అధికారుల పై బరికి విరసనగా ఈ నెల 29వ తేదీన విరసన దినంగా పాటించాలని నిర్ణయించినట్లు చెప్పారు

ఆరోజున షెడ్యూల్డ్‌తరగతుల ఉద్యోగులు సల్లబ్యాడ్జీలు ధరించి తమ విధులకు హాజరవుతారని ఆ రోజు సాయంత్రం ఊరేగింపు ఆనంతరం బహిరంగసభ జరుగుతుందని శ్రీ అనంతరాములు చెప్పారు.

సంఘం ప్రతినిధులతో సెప్టెంబర్‌లో ఒక సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయగలనని థర్మల్ విద్యుత్కేంద్రాల సూపరింటెండెంట్ హామీ ఇచ్చారని, నేటి వరకు సమావేశం ఏర్పాటుచేయలేదని శ్రీ అనంతరాములు చెప్పారు.

అర్హతగల అనుభవజ్ఞులైన షెడ్యూల్డ్ తరగతుల ఉద్యోగులుండగా అగ్రకులాల వారికి అవకాశాలిచ్చిన సంఘటనలకేకం వున్నాయని ఆయన తెలిపారు. తాము విరసన దినం పాటించిన అనంతరం కూడా రిజర్వేషన్ విషయంలో అధికారులు సక్రమంగా ప్రవర్తించకపోతే, తమ సంఘం ఈ నెల 30 నుంచి హ్యాండ్లూమ్ కేంద్ర కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష జరుపుతుందని శ్రీ అనంతరాములు హెచ్చరించారు.

హైదరాబాద్‌లో శ్రీ చెన్నారెడ్డితో శ్రీ దేవరాజ్ అర్స్ చర్చలు

హైదరాబాద్, నవంబర్ 14—కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ నిన్న రాత్రి ఇక్కడ ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ ఎం. చెన్నారెడ్డిని కలుసుకుని అరగంటసేపు సంప్రతింపులు జరిపారు. శ్రీ అర్స్ నిన్న సాయంకాలం ఇక్కడికి వచ్చారు. ఆయన ఇవాళ ఉదయం బొంబాయి మీదుగా ఢిల్లీ వెడతారు. సంప్రతింపుల వివరాలను వెల్లడిరచడానికి ఉభయులూ విరాకరించారు. ఇవాళ రాత్రికి శ్రీ చెన్నారెడ్డి తన పన్నిహితులతో సంప్రతింపులు జరుపుతారని అనుకుంటున్నారు. కాంగ్రెసు పార్టీ పరిస్థితులను తెలుసుకోడానికి, పార్టీ చీలిపోయే పక్షంలో మద్దతును సేకరించడానికి శ్రీ దేవరాజ్ అర్స్ ఇక్కడికి వచ్చినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ చెన్నారెడ్డితో సంభాషణల అనంతరం కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి మద్దతుదారులతో సంభాషణలు జరిపారు. ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు కార్మిక మంత్రి శ్రీ అంజయ్య, గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ పి. దర్మారెడ్డి, తెలంగాణ ప్రాంతీయాభివృద్ధి సంఘాధ్యక్షుడు శ్రీ పి. జగన్నాథరావు, హైదరాబాద్ నగర అభివృద్ధి మండలి అధ్యక్షురాలు శ్రీమతి పరోజనీ పుల్లారెడ్డి, నగరకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వెంకటేశం శ్రీ దేవరాజ్ అర్స్‌ను కలుసుకొని సంప్రతింపులు జరిపారు.

"మీరాకకు ప్రాధాన్యమేమైనావున్నదా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు "ఖాలా ప్రాధాన్యమున్నది" అని శ్రీ అర్స్ జవాబిచ్చారు. కాంగ్రెసు పార్టీలో తలెత్తిన వివాదాల సందర్భంగా తాను హైదరాబాద్ వచ్చినట్లు ఆయన చెప్పారు. విలేకరులు అడిగిన మరికొన్ని ప్రశ్నలకు ఆయన జవాబు చెప్పకుండా దాటవేశారు. రాజీ సంప్రదింపులు జరుగుతుండగా తాను ఎక్కువగా మాట్లాడడం సందిగ్ధకాదన్నారు.

శ్రీ దేవరాజ్ అర్స్ సోదరుడు శ్రీ కెంపరాజ్ అర్స్ కూడా ప్రస్తుతం హైదరాబాద్‌లోనే వున్నారు.

విజయవాడలో తిరిగి దోపిడీ

(1వ పేజీ తరువాయి)

వెళ్ళారు. సందులో వున్న ప్రక్క ఇళ్ళపులు ఒక్క ఉదుటున వెట్టారు. తలుపు గడియ వంగి విరిగిపోయింది. ఆ ఇంటిలోని స్త్రీల చుట్టపై వున్న నగలు. ఇతర విలువైన వస్తువులు, 200రూపాయల నగదు దోచుకుని పారిపోయినట్లు శ్రీ వెంకటేశ్వర్లు తెలిపారు. వీటి విలువ 5500 రూపాయలుగా అంచనా వేశారు.

దోచుకుపోయిన నగలలో మంగళసూత్రాలు, నల్లపూసల గొలుసులు, ఉంగరాలు, దుద్దులు- గడియారాలు వున్నాయి రెండు ఇళ్ళు దోపిడీ చేయడానికి దాదాపు గంట పట్టింది.

వర్తమానం తెలియగానే పోలీసులు పరిసరాలను, రైల్వే స్టేషన్, తదితర ప్రాంతాలను క్షుణ్ణంగా గాలించారు. కాని, ప్రయోజనం లేకపోయింది.

రెండు రోజులు వరుసగా జరిగిన దోపిడీలు ఒకే ముఠాచేసిన పని అయి వుంటుందా అనే ఆలోచనతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హిందీ, తెలుగు భాషలు రెండు మాట్లాడడం పోలీసుల దృష్టిని ఆకర్షించింది.

ఈ రెండు దోపిడీ సంఘటనలు జరిగిన తీరు మహారాష్ట్రకు చెందిన ఒక ముఠా కొంగతనాలు చేసే పద్ధతిని జప్తికి తెస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మహారాష్ట్రకు చెందిన "కంజర్ టిబ్స్" అనే ముఠా కుటుంబాలతో తరలి వెడుతూ ఇటువంటి దోపిడీలు చేస్తుంటుంది ఇటువంటి ముఠా ఆంధ్రప్రదేశ్‌లో వున్నట్లు పోలీసు భోగట్టా.

వీరు పకటుంబంగా కందర గాడిదలపై సంచారం చేస్తుంటారు. ఉరివెలువల గుడారాలు వేసుకొని రాత్రివేళ దోపిడీలు చేస్తుంటారట.

బరియన్‌లు, పిక్కర్‌లు వేసుకొని, కర్రలు, ఒక్కొక్కసారి తుపాకులుకూడా వీరు వినియోగిస్తారట. దౌర్జన్యంతో కూడిన దోపిడీ వీరి పద్ధతి. హిందీ, మరాఠీ, తమిళం, తెలుగు వంటి పెక్కు భాషలు వీరు మాట్లాడగలరు

రాత్రి జరిగిన సంఘటనలనుబట్టి చూస్తే దుండగులు ఆ ప్రాంతాన్ని ముందుగాచూసి వున్న లక్షణాలు బాగా కనిపిస్తున్నాయి. అందువల్ల ఏ ప్రాంతంలోనైనా కొత్త ముఠాలు కనిపిస్తే వెంటనే పట్టుకొని పోలీసులకు తెలియజేయవలసిందని డి.ఎస్.పి. పత్రికా ముఖంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆయా ప్రాంతాలలో, ముఖ్యంగా ఊరి వెలుపల ప్రాంతాలలో ప్రజలలో గస్తీ దళాలను ఏర్పాటు చేసి, వారికి పోలీసు సహాయం కల్పించే ఏర్పాట్లలో పోలీసులు ఇప్పుడు నిమగ్నమై వున్నారు. విజయవాడ పోలీసు సిబ్బంది అంతా ఇప్పుడు ఈ విషయంపై కేంద్రీకరించి వుంది.

విద్యుత్ పరికరాలపై ఐ. ఎస్. ఐ. ముద్ర

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 14— అన్ని విద్యుత్ పరికరాలపై త్వరలో ఐ. ఎస్. ఐ. ముద్ర తప్పనిసరిగా వుంటుందని ఐ ఎస్.ఐ. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎ. బి. రావు నిన్న ఇక్కడి తెలియజేశారు. విద్యుత్ పరికరాల వాణ్యతకు హామీ ఇవ్వడానికి ఇది అవసరమని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ఐ. ఎస్. ఐ. సంస్థ స్థాపించి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిన్న పత్రికా విలేకరులతో ఆయన మాట్లాడుతూ విద్యుత్ పరికరాలను పరీక్ష చేయడానికి దేశమంతటా అనేక పరీక్ష కేంద్రాలను గుర్తించినట్లు చెప్పారు.

ఐ. ఎస్. ఐ వివరణలను దుర్వినియోగం చేసేవారిని శిక్షించడానికిగాను భారతదేశ ప్రభుత్వం త్వరలో ఒక శాసనాన్ని తీసుకురానున్నట్లు ఆయన చెప్పారు

కాగితం పరిశ్రమ కార్మికుల కనీస వేతనాల నిర్ణయానికి కమిటీ ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 14-కాగితం, కాగితం బోర్డు, తయారీ పరిశ్రమలలో పని చేసే ఉద్యోగులకు కనీస వేతనాలను నిర్ణయించడానికి గాను శాసన సభ్యుడు శ్రీ జి వి. ఆంజనేయశర్మ అధ్యక్షుడిగా ఒక కమిటీని రాష్ట్రప్రభుత్వం నియమించింది.

1978. జనవరి మొదటి వారంలోగా కమిటీ నివేదికను అందజేయవలసిందిగా ప్రభుత్వం సూచించింది.

రిటైర్డ్ జాయింట్ లేబర్ కమిషనర్ శ్రీ ఎస్. కె. జారీ, ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెసర్ శ్రీ ఏ. లక్ష్మన్న ఈ కమిటీలో సభ్యులు.

శ్రీ ప్రకాశరావు మృతికి సంతాపం

తాడేపల్లిగూడెం, నవంబరు 14 — ప్రముఖ జర్నలిస్టు శ్రీ ఏ. ఎస్. ప్రకాశరావు మృతికి ఇటీవల తాడేపల్లిగూడెం ప్రెస్‌క్లబ్ తమ విచారాన్ని తెలియజేసింది. ఆయన పశ్చిమ గోదావరి వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ సభ్యులు.

శ్రీ జి ఆర్. వర్మ తమ సంతాపాన్ని తెలియజేశారు

300 కోట్ల విలువ మేరకు చేతితో తయారైన వస్తువుల ఎగుమతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, నవంబర్ 14— ఈ ఏడాది చేతి వృత్తుల పరిశ్రమలలో తయారైన వస్తువులను 300 కోట్ల రూపాయల మేరకు విదేశాలకు ఎగుమతి చేయాలని లక్ష్యాన్ని నిర్ణయించినట్టు అఖిల భారత చేతి పరిశ్రమల సంస్థ జాయింట్ డైరెక్టర్ శ్రీ ఆర్ కె ధావన్ నిన్న ఇక్కడ పత్రికల వారికి చెప్పారు! 270 కోట్ల రూపాయల మేరకు సిగలకు, వస్త్రాలకు కూడా ఎగుమతి లక్ష్యాన్ని నిర్ణయించినట్టు ఆయన తెలియజేశారు

గత సంవత్సరం 150 కోట్ల రూపాయల విలువ గలిగిన చేనేత వస్త్రాలను, 80 కోట్ల రూపాయల విలువ గలిగిన సిగలను, వస్త్రాలను ఎగుమతి చేసినట్టు శ్రీ ధావన్ చెప్పారు. చేతి వృత్తుల వారు తయారుచేసిన వరకులకు అమెరికా బ్రిటన్, తూర్పు, పశ్చిమ జర్మనీలలో మంచి గిరాకీ ఉన్నదని వారి అభిరుచులకు తగినట్లుగా మనం సరకులు ఉత్పత్తి చేస్తే వ్యాపారం పెరుగుతుందని ఆయన చెప్పారు

చేతి వృత్తుల పరిశ్రమలలో పనిచేసే వారికి ఎక్కువ వేతనాలను ఇతర రకాల పనుపాయాలను కల్పించి వారిని ప్రోత్సహించాలని అఖిల భారత చేతి పరిశ్రమల బోర్డు నిర్ణయించిందని అవసరమైనచోట శిక్షణా కేంద్రాలను నెలకొల్పుతారని ఆయన తెలిపారు. ఆంధ్రలో ఇటువంటి శిక్షణా కేంద్రాలు ఎడెనిమిది ఉన్నాయని ఆయన వెల్లడించారు

'వెంగళరావు మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలి'

కేంద్రానికి శ్రీకాకుళం జిల్లా జనతా పార్టీ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, నవంబర్ 14- జిల్లా జనతా పార్టీ కార్యవర్గ సమావేశం మొన్న ఇక్కడ జరిగింది. శాసనసభ్యుడు, జిల్లాజనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ సి ఎల్. నారాయణ సమావేశానికి అధ్యక్షతవహించారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆయన మంత్రివర్గ సహచరులపై ఆత్రత పక్షపాతం, అవినీతికి సంబంధించి పెక్కు ఆరోపణలు వచ్చాయని, వాటిపై ప్రస్తుతం విమర్శలు, భార్గవ కమిషన్ల ముందు విచారణ జరుగుతున్నదని, అందువల్ల రాష్ట్రంలో వెంగళరావు మంత్రివర్గాన్ని కేంద్రం వెంటనే బర్తరఫ్ చేయాలని కోరుతూ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు

రాజకీయ దురుద్దేశంతో సహకార సంస్థలకు నామినేటెడ్ సంఘాలు ఏర్పాటు చేయడం జరిగింది. వాటిలో కాంగ్రెస్ వాదులు ప్రాబల్యం సంపాదించి తమ అధికారాన్ని దుర్వినియోగపర్చారని. తద్వారా వివిధ సంస్థలకు అరికి విరంగా పెక్కు చిక్కులు ఏర్పడినాయని. అందువల్ల నామినేటెడ్ సభ్యుల నందరిని రాష్ట్ర గవర్నర్ వెంటనే తొలగించాలని కోరుతూ సమావేశంలో తీర్మానించారు.

శ్రీకాకుళం సూపర్ బజార్ నిధులలో ఎనభై వేల రూపాయలు దుర్వినియోగమయ్యాయని, దానిని కప్పిపుచ్చడానికై కొమ్ము నూనెలు, రికార్డులు, రోడ్డు పుస్తకాలు, తదితర సామగ్రి విల్వచేసి గత్తలి దీపావళి మందుగుండుసామగ్రి వుంచడంజరిగిందని, ఆ గిదిలో అగ్ని ప్రమాదం సంభవించి రోడ్డు పుస్తకాలతో సహా మొత్తం నాశనమై పోయాయని, నష్టం దాదాపు యాభై వేల రూపాయల వరకు వుంటుందని అంచనా వేసినట్టు సమావేశంలో వల్లడించారు. ఈ సంఘటనపై న్యాయ విచారణ జరపించవలసిందిగా జిల్లా జనతా పార్టీ కార్యవర్గం కలెక్టరును, ప్రభుత్వాన్ని కోరింది

శ్రీ లచ్చన్న నిరసన

రాష్ట్ర జనతా పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ గొతులచ్చన్న మొన్న ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, ఇద్దరుమంత్రులు ఈ జిల్లాలో పర్యటిస్తున్నప్పుడు జిల్లాలో పీ తీవ్రదుర్భిక్ష పరిస్థితులను ప్రభుత్వంవ్యక్తికి తేలేపోవడంవల్ల తనవిరసనాన్ని వ్యక్తంచేశాడు

శాసన సభ్యుడు శ్రీ సి ఎల్ నారాయణ స్వాగతం చెప్పారు.

శాసన సభ్యుడు శ్రీ చీకటి పరిశుభామాయుడు, రాష్ట్ర జనతాపార్టీ కార్యనిర్వాహక సభ్యుడు శ్రీ వి. వి. చలపతిరావు శ్రీ ఎస్ జగన్నాథం ప్రసంగించారు.

కాంగ్రెస్ పార్టీకి శ్రీ నరసింహులు రాజీనామా

ఐదేళ్ళ నరాల ప్రజలను కాంగ్రెసు నాయకులు ఇంకా దోచుకుంటూనే వున్నారని. అందువల్ల తాను కాంగ్రెసు పార్టీకి రాజీనామా చేసి జనతా పార్టీలో చేరుతున్నట్టు ఎమ్మెల్యే హరిజన నాయకుడు శ్రీ బి. నరసింహులు వెల్లడించారు.

తమిళనాడులో తుపాను బాధితప్రాంతాలకు తక్షణ సహాయం చేయవలసిందిగా కోరుతూ రాష్ట్ర జనతా పార్టీ శాఖ ప్రధానికి టెలిగ్రాం పంపినట్టు మద్రాసు వార్త.

విశాఖలో సంగీతోత్సవం

విశాఖపట్నం, నవంబరు 14—ఏడేళ్ళ కిందట విశాఖజిల్లా కలెక్టర్‌గా వుండిన శ్రీ పి. ఎల్. శివరాం ప్రోత్సాహంతో ఏర్పడిన విశాఖ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యాన ఈ నెల 27 వ తేదీనుంచి డిసెంబరు 4 వ తేదీవరకు (8 రోజులపాటు) విశాఖలో ఒక భారీ సంగీతోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ ఉత్సవంలో ఉస్తాద్ బిస్మిల్లాఖాన్, శ్రీ కమ్మంగుడి శ్రీనివాసయ్యర్, శ్రీ శీర్కాళి గోవిందరాజన్ మున్నగు దిగ్గజాలవంటి ప్రఖ్యాతిగల విద్వాంసులు: శ్రీ బి. ఎస్. సురేష్ (వేణువు) శ్రీ నూకల చినసత్యనారాయణ (గాత్రం), శ్రీ మతులు సి. సరోజ, సి. లలిత (గాత్రం) కూడా పాల్గొంటున్నారు. సంగీత కచేరీలే కాక శ్రీమతి సంయుక్త పాణిగ్రాహి ఒడిస్సీ నృత్యం; కుమారి శోభానాయుడు భరతం వారి కూచిపూడి నృత్యం కూడా ఈ ఉత్సవాలలో ప్రదర్శిస్తారు. శ్రీ బిస్మిల్లా ఖాన్, శ్రీ కమ్మంగుడిలకు "సంగీతసాగర్" బిరుదప్రదానాలు చేస్తారు. సంగీత కచేరీలు విశాఖానంద హాలులోను. నృత్య ప్రదర్శనలు కిన్నెర ఓపెనెయిర్ థియేటర్‌లోను జరుగుతాయని విశాఖ మ్యూజిక్ అకాడమీ కార్యదర్శి శ్రీ కె రత్నారావు తెలియజేశారు.

మృతి

పిఠాపురం, నవంబరు 14— ఇటీవల స్థానిక ప్రముఖ వ్యాపారి ఎట్టజలిశృద్ధి కార్యక్రమాలలో పరిచయం కృషిచేసే ముఖ్యులు శ్రీ ఉద్దగిరి సత్యనారాయణ హృద్రోగంతో మృతి చెందారు ఎట్టజంలోని షాపు లన్నీమూసివేసి సంతాప సూచకంగా మూసివేశారు పెక్కు సంఘాలవారు సంతాప తీర్మానాలు చేశారు.

విజయవాడలో తిరిగి దోపిడీ

(1వ పేజీ తరువాయి)

వెళ్ళారు. సందులో వున్న ప్రక్క ఇళ్ళపులు ఒక్క ఉదుటున వెట్టారు. తలుపు గడియ వంగి విరిగిపోయింది. ఆ ఇంటిలోని స్త్రీల చుట్టపై వున్న నగలు. ఇతర విలువైన వస్తువులు, 200రూపాయల నగదు దోచుకుని పారిపోయినట్టు శ్రీ వెంకటేశ్వర్లు తెలిపారు. వీటి విలువ 5500 రూపాయలుగా అంచనా వేశారు.

దోచుకుపోయిన నగలలో మంగళసూత్రాలు, నల్లపూసల గొలుసులు, ఉంగరాలు, దుద్దులు- గడియారాలు వున్నాయి రెండు ఇళ్ళు దోపిడీ చేయడానికి దాదాపు గంట పట్టింది.

వర్తమానం తెలియగానే పోలీసులు పరిసరాలను, రైల్వే స్టేషన్, తదితర ప్రాంతాలను క్షుణ్ణంగా గాలించారు. కాని, ప్రయోజనం లేకపోయింది.

రెండు రోజులు వరుసగా జరిగిన దోపిడీలు ఒకే ముఠాచేసిన పని అయి వుంటుందా అనే ఆలోచనతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హిందీ, తెలుగు భాషలు రెండు మాట్లాడడం పోలీసుల దృష్టిని ఆకర్షించింది.

ఈ రెండు దోపిడీ సంఘటనలు జరిగిన తీరు మహారాష్ట్రకు చెందిన ఒక ముఠా కొంగతనాలు చేసే పద్ధతిని జప్తికి తెస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

మహారాష్ట్రకు చెందిన "కంజర్ టిబ్స్" అనే ముఠా కుటుంబాలతో తరలి వెడుతూ ఇటువంటి దోపిడీలు చేస్తుంటుంది ఇటువంటి ముఠా ఆంధ్రప్రదేశ్‌లో వున్నట్టు పోలీసు భోగట్టా.

వీరు పకటుంబంగా కందర గాడిదలపై సంచారం చేస్తుంటారు. ఉరివెలువల గుడారాలు వేసుకొని రాత్రివేళ దోపిడీలు చేస్తుంటారట.

బరియన్‌లు, పిక్కర్‌లు వేసుకొని, కర్రలు, ఒక్కొక్కసారి తుపాకులుకూడా వీరు వినియోగిస్తారట. దౌర్జన్యంతో కూడిన దోపిడీ వీరి పద్ధతి. హిందీ, మరాఠీ, తమిళం, తెలుగు వంటి పెక్కు భాషలు వీరు మాట్లాడగలరు

రాత్రి జరిగిన సంఘటనలనుబట్టి చూస్తే దుండగులు ఆ ప్రాంతాన్ని ముందుగాచూసి వున్న లక్షణాలు బాగా కనిపిస్తున్నాయి. అందువల్ల ఏ ప్రాంతంలోనైనా కొత్త ముఠాలు కనిపిస్తే వెంటనే పట్టుకొని పోలీసులకు తెలియజేయవలసిందని డి.ఎస్.పి. పత్రికా ముఖంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆయా ప్రాంతాలలో, ముఖ్యంగా ఊరి వెలువల ప్రాంతాలలో ప్రజలలో గస్తీ దళాలను ఏర్పాటు చేసి, వారికి పోలీసు సహాయం కల్పించే ఏర్పాట్లలో పోలీసులు ఇప్పుడు నిమగ్నమై వున్నారు. విజయవాడ పోలీసు సిబ్బంది అంతా ఇప్పుడు ఈ విషయంపై కేంద్రీకరించి వుంది.

అరవపల్లిగ్రామాలకు బ్యాంకులు

సూర్యాపేట, నవంబరు 14— ప్రజల ఋణావసరాలను తీర్చేనిమిత్తం త్వరలో మద్దిరాల, అరవపల్లి గ్రామాలలో వాగ్రుణ గ్రామీణబ్యాంకి శాఖలను ప్రారంభిస్తారని శాసనసభ్యుడు శ్రీ జి వెంకట నరసయ్య రాష్ట్రీయతంత్రోత్సవాల సందర్భంగా వెంపటి గ్రామంలో జరిగిన సభలో తెలియజేశారు ఆయన వెంపటి గ్రామంలో సామూహిక సేద్యపు పనికి ప్రారంభోత్సవం చేశారు

పన్నెకారు రైతుల సహాయక సంస్థ ప్రాజెక్టు అధికారి శ్రీ దామోదరరెడ్డి శ్రీ రామ సర్యయ్య, తుంగతుర్తి రైతు సేవా సహకార సంఘం మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అశోక్‌కుమార్, సమితి స్పెషల్ అధికారి శ్రీ కుర్షీద్ అలీ బి డి ఓ శ్రీ మాధవరావు శ్రీ రాఘవరెడ్డి, శ్రీ భగవాన్ రెడ్డి ప్రభృతులు సభలో ప్రసంగించారు పి డి ఓ. శ్రీ బాలసర్యయ్య వందన సమర్పణ చేశారు ఋణాలమీద అయిల్ ఇంజనులను పొందిన నలుగురు హరిజన రైతులు తాము మద్యం సేవించబోమని సభలో ప్రమాణం చేశారు. ఈ రైతులు భూస్వాముల వద్ద 21 ఎకరాలు కౌలుకోగలిగడమేగాక రెండు బావులను స్వయంగా తవ్వుకున్నారు. వీరిది వెంపటి గ్రామం. వెంపటి గ్రామంలో సేద్యపు బావులలో ఒక బావికి సమితి స్పెషల్ అధికారి శ్రీ కుర్షీద్ అలీ, మరొక బావికి జిల్లా పరిషత్తు అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ రామ సరసయ్య ప్రారంభోత్సవం చేశారు.

హైదరాబాద్‌లో మొన్న ఇక్బాల్ శతజయంతి సభలో గవర్నర్ శ్రీమతి శారదాముఖర్జీ ప్రారంభోపన్యాసం చేసినప్పటి చిత్రం

2.5 కోట్ల ప్రభుత్వ సహాయానికి తుంగతుర్తి సమితి అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సూర్యాపేట, నవంబరు 14— అనావృష్టివల్ల తుంగతుర్తి సమితి గ్రామాలలో పనులు దొరకక పనస పోతున్న ప్రజలకు ఉపాధికల్పించేనిమిత్తం సమితికి రెండుకోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతూ తుంగతుర్తి సమితి సర్పంచ్‌ల సమావేశం తీర్మానించింది. ఇటీవల జరిగిన ఈ సమావేశానికి సమితి స్పెషల్ అధికారి శ్రీ కుర్షీద్ అలీ అధ్యక్షత వహించారు. ఈ తీర్మానాన్ని మామిడాల గ్రామ సర్పంచ్ శ్రీ ఎం. రాజయ్య ప్రతిపాదించారు

బావులను లోతు చేయడానికిచ్చే అప్పుల పరిమితిని 3 వేల నుంచి 5 వేల రూపాయలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశంలో మరో తీర్మానాన్ని ఆమోదించారు 200 మంచినీటి బావులను, 100 సేద్యపు బావులను త్రవ్వడానికి ఋణాలను మంజూరు చెయ్యవలసినదిగా కలెక్టరును సమావేశం కోరింది. సమితి గ్రామాల్లో అనావృష్టి ప్రాంత సహాయక కార్యక్రమాలను ఇంతవరకు ప్రారంభించలేదని



రంజీ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్

ఆంధ్ర జట్టుచే 2వ ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లకు 163 పరుగులు

హైదరాబాద్, నవంబర్ 14 — ఆంధ్ర హైదరాబాద్ జట్ల మధ్య రంజీట్రోఫీకొరకు ఇక్కడ జరుగుతున్న మూడు రోజుల క్రికెట్ మ్యాచ్‌లో నేడు చివరి రోజు ఆంధ్ర జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో లంచ్ సమయానికి అయిదు వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది.

ఆంధ్ర: మొదటి ఇన్నింగ్స్ 1 0 పరుగులు. హైదరాబాద్ మొదటి ఇన్నింగ్స్ ఏడు వికెట్ల నష్టానికి 400 పరుగులు చేసి డిక్లేర్ చేశారు.

విక్టోరియా జట్టుపై ఇండియా విజయం

మెల్‌బోర్న్ నవంబరు 14-ఇండియా-విక్టోరియా జట్ల మధ్య ఇక్కడ గత వారాంతం రోజులుగా జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌లో నేడు తేనేటి విరామ సమయం తర్వాత ఆరు వికెట్ల తేడాతో ఇండియా జట్టు విజయంసాధించింది. తేనేటి విరామ సమయానికి ఇండియా జట్టు రెండు వికెట్ల నష్టానికి 41 పరుగులను మాత్రమే చేయగలిగింది

మ్యాచ్ వివరాలు: విక్టోరియా కంట్రీ జట్టు: మొదటి ఇన్నింగ్స్‌లో ఎనిమిది వికెట్ల నష్టానికి 246 పరుగులుచేసి డిక్లేరు చేశారు రెండవ ఇన్నింగ్స్‌లో 270 పరుగులు చేసింది ఇండియా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో తొమ్మిది వికెట్ల నష్టానికి 387 పరుగులుచేసి డిక్లేర్ చేసింది.

ఇండియా రెండవ ఇన్నింగ్స్‌లో మరేందర్ అమర్‌నాథ్ కేవలం ఏడు పరుగులకే బౌట్ అయ్యాడు

జూనియర్ జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలు

త్రిచూర్, నవంబరు 14— ఇక్కడి తెక్కింకాడు మైదానంలో నిన్న రాత్రి ముగిసిన 23వ జూనియర్ జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలలో సి సి అత్రహాం ట్రోఫీని చండీగఢ్ గెలుచుకుంది. ఈడి పర్ జట్టు ఫైనల్స్‌లో మహారాష్ట్రపై 93-77 పాయింట్లతో విజయం సాధించింది

బాలికల ఫైనల్స్‌లో దేవప్పి మాస్టర్ మెమోరియల్ కప్‌ను మహారాష్ట్ర పంజాబ్‌ను ఓడించి గెలుచుకుంది. బాయర్ విభాగంలో కృతీయ, చతుర్థ స్థానాలు నిర్ణయించడం కోసం జరిగిన పోటీలో తమిళనాడు ఆంధ్రప్రదేశ్‌ను ఓడించింది. అలాగే బాలికల పోటీలో కేరళ పశ్చిమ బెంగాల్‌పై గెలిచింది.

రాణీ ఝాన్సీ మహిళల క్రికెట్ పోటీలు

గ్వాలియర్, నవంబరు 14 — జాతీయ జోనల్ రాణీ ఝాన్సీ ట్రోఫీ మహిళల లీగ్ క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నిన్న ఇక్కడ వెస్టుజోన్ ఈస్టుజోన్‌పై విజయం సాధించింది.

వెస్టుజోన్ రెండు వికెట్ల నష్టానికి 112 పరుగులు చేసింది. అంతకుముందు ఈస్టుజోన్ టాస్ గెల్చుకుని ఎంద పరుగులకు ఆలౌట్ అయ్యింది పోటీలను మధ్య ప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ షిట్ల మహాయ్ ప్రారంభించారు.

అంతర్రాష్ట్ర స్కూల్ క్రికెట్ పోటీలకు ఆంధ్ర జట్టు

గుంటూరు, నవంబరు 14 — ఈ నెల 15వ తేదీ నుంచి తిరువేంద్రంలో జరగనున్న అహ్మద్ ట్రోఫీ అఖిల భారత అంతర్రాష్ట్ర స్కూల్ క్రికెట్ పోటీలలో పాల్గొనే ఆంధ్ర జట్టులో క్రింది వచ్చే ఇంటూరిని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి శ్రీ వి ఎస్ వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ జట్టు వెంట కోచ్‌గా శ్రీ ఇసిమ్ ఉల్ హక్ కూడా వెళతారు

ఆర్. వి ఎస్ డి రామరాజు (కెప్టెన్) ఎస్ ఎం రహముల్లా (వైస్ కెప్టెన్) న్ ఎ. వాగేశ్వరరావు వి వంతోష్ కుమార్. ఆర్ విరిప్రసాదరావు ఎస్ రాంబాబు మిర్ హాతిమీర్ రహ్మాన్, కాని రాజేంద్ర జోషి కె వాగేశ్వరరావు ఆర్ షకీల్-ఉర్-ముల్లా, వి ప్రతాప్ కుమార్, వి వి. చలపతిరావు.

స్టాండ్ బైలు: ఎం సురేంద్రకుమార్. వి వెంకటరావు. లక్ష్మణ్ పాత్రి

గుడ్సు రైలులో ప్రేలుడువల్ల మృతుల సంఖ్య పెరుగుదల

పియోల్, నవంబర్ 14— ఉడిశా కారియాలోని నైజుతీ పాంతంలో మొన్న రాత్రి ఇరి రైల్వే స్టేషన్‌వద్ద డైనమైట్ వున్న గుడ్సురైలు ప్రేలుడువల్ల కనీసం 48 మంది చనిపోయినట్లు సుమారు 100 మంది గాయపడినట్లు పోలీసులు తెలియజేశారు

సుమారు 1000 డైనమైట్ పెట్టెలు ప్రేలిపోవడంవల్ల రైల్వేస్టేషన్ చుట్టూ ఎనిమిది కిలోమీటర్ల దూరంలో వున్న సుమారు 400 ఇళ్ళు తునాలు ధ్వంసం అయ్యాయని వారు తెలియజేశారు.

సంతాపం

ఏలూరు నవంబర్ 14 — శ్రీ బి ఎన్. రెడ్డి మృతికి స్థానిక సహకార శాసన నిర్మాణ సభ అధ్యక్షులు శ్రీ ఉప్పు రామారావు సమ్మాన ధమైనవారు తాపాన్ని వ్యక్తంచేశారు.

1981 నాటికి బొంబే హై నుంచి ఏటా కోటిటన్నుల పెట్రోలు ఉత్పత్తి

—రాజ్యసభలో మంత్రి శ్రీ బహుగుణ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 14— బొంబే హై నుంచి 1981-81 నాటికి ఏటా పది మిలియన్ టన్నుల పెట్రోలు ఉత్పత్తి కాగలదని ఆశిస్తున్నట్లు కేంద్ర పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ నేడు రాజ్యసభలో వెల్లడించారు

ప్రస్తుతం బొంబే హైలో రెండు మిలియన్ టన్నుల పెట్రోలు ఉత్పత్తి అవుతున్నదనీ, పెట్రోలును సముద్రం నుంచి తీరానికి చేరవేసే ప్రయత్నాలు వచ్చే నవంబరంలో మేమాసానికి పూర్తి కాగలవని శ్రీ బహుగుణ వెల్లడించారు.

ఎన్నికల సమయంలో శ్రీ ఎన్ వి పాండే, తదితరుల ఎన్నికకు శ్రీ బహుగుణ సమాధానం చెబుతూ, పెట్రోలు విషయంలో దేశం ఎప్పుడు స్వయంసమృద్ధి సాధిస్తుందో చెప్పడం కష్టమనీ అన్నారు దేశంలో యేటా 26 మిలియన్ టన్నుల పెట్రోలు అవసరమవుతుంది. అయితే, కేవలం ఏడు మిలియన్ టన్నుల పెట్రోలు మాత్రమే మన దేశంలో ఉత్పత్తి అవుతున్నదనీ దాదాపు 14.6 మిలియన్ టన్నుల ముడి పెట్రోలును ఇప్పుడు ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకోవడం జరుగుతున్నదనీ శ్రీ బహుగుణ వివరించారు

దేశంలో ఎంతమేరకు పెట్రోలు నిక్షేపాలు వున్నాయో చెప్పడం కష్టమనీ, వివిధ ప్రాంతాలలో తవ్వకాలు జరుగుతున్నాయనీ, ఫలితాలు ఆశాజనకంగానే వస్తున్నాయనీ శ్రీ బహుగుణ తెలియజేశారు

దక్షిణ లెబనాన్‌పై తిరిగి ఇజ్రాయెల్ విమాన దాడి

బీరూట్ నవంబర్ 14 — ఇజ్రాయెలీ విమానాలు మొన్న తిరిగి పడమటి లెబనాన్ దాడిచేశాయి తొలి వారలకు బదులు దీపు అయిన కొద్దిసేపటి తరువాత సమీపంలో 12 మంది చనిపోయినట్లు ఆ ప్రాంతంలో వున్న రాయబారి విలేకరులకు తెలియజేశారు.

దుండగులచే ఆస్ట్రేలియన్ కోటీశ్వరుడు హామర్స్ పేడుచల

వియన్నా నవంబర్ 14 — నాలుగు రోజుల క్రితం దుండగులచే అపహరించబడిన ఆస్ట్రేలియన్ కోటీశ్వరుడు ఎల్డరీ వైఫేల్ హామర్స్‌ను నేడు తల్లవారుజామున వదలివేశారు

దుండగుల కోరిక ప్రకారం 30 లక్షల డాలర్లు హామర్స్ కుటుంబం వారికి చెల్లించిన తర్వాత విడుదల చేశారు

హామర్స్ తనను 74 గంటలపాటు అడవిలో కుటుంబం వారిని నేనే ఒక పోలీసు మరియు తన తండ్రి హామర్స్‌ను ఇటీవల తీసుకొనివచ్చారు

హామర్స్ బాగా అలసిపోయినట్లు పాలిపోయినట్లు కనిపించారు ఉగ్రకోపంతో వున్న వ్యక్తులవారితో మాట్లాడడానికి ఆయన నిరాకరించారు

గుంటూరు జ్యోతిచిత్ర ఫిలిం క్లబ్‌కు

శుభాకాంక్షలు

గుంటూరు మెడికల్ కాలేజ్ ఆడిటోరియంలో నేటి (15-11-77) సాయంత్రం 7-00 లకు జరుగనున్న జ్యోతిచిత్ర ఫిలింక్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనుచున్న నిన్నటి వెలుగులు హీరో శ్రీకృష్ణ, వైస్ చైర్మన్ శ్రీమతి విజయనిర్మల, హీరో యువ శ్రీప్రియ నాగార్జున యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శ్రీ వి. కాళయ్య, జ్యోతిచిత్ర సంపాదకవర్గం, లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నరు శ్రీ బి. కాళయ్య చౌదరి ప్రభృతులకు మా హార్దికపూర్వక స్వాగతాలు.

ఇట్లు

చారుమతి చిత్ర

(చిత్ర నిర్మాణ సంస్థ)

నిర్మాతలు: వెలుబోలు బసవపున్నయ్య, రాయపాటి సాంబశివరావు.

13-11-77 నుండి ప్రతిరోజూ గం. 12-00 ప్రత్యేక ఆటలు!

విజయవాడ — అప్సర A/Cలో చూడండి

హరిచిత్ర

నన్ను ప్రేమించు (ఈస్ట్‌మన్ కలర్)

దర్శకుడు: పుట్టన్న

నిర్మాత: కె. యస్. రామారావు — సంగీతం: విజయభాస్కర్

—నిడుదవల్లి: లక్ష్మి పిలింస్











ఆకాశవాణి

బుధవారం, నవంబర్ 16

విజయవాడ

ఉ॥ 8-31 కొమాండూరి శేషాద్రి: గానం, మ॥ 1-11 లలిత సంగీతం: టి పూర్ణచంద్రరావు, 8-15 దేశంలో చేనేత పరిశ్రమ ప్రాధాన్యత ఆకురాతి వెంకటేశ్వరరావు ఆంగ్ల ప్రసంగం

హైదరాబాద్ — ఎ

ఉ॥ 7-15 లలిత సంగీతం: కె శేషు బాబు, 7-45 చిత్రసీమ 8-00 జి శేషగిరిరావు, వీణ, అల్లూరి వెంకటేశ్వరరావు; మృదంగం, పాం 8-15 శ్రీరంగం గోపాలరత్నం: గానం. ఆకెళ్ళ మల్లికార్జునశర్మ: హార్మోనిమ్, పి. రామారావు: మృదంగం, 10-00 పి పరోజ, సి. లలిత: గాయకగళం.

విశాఖపట్టణం

ఉ॥ 12-40 కె కృష్ణమాచారి: వయోలిన్, 1 10 మధురిమ వా॥ 8-00 మన వారిక్రతక రచనల పునఃపరిశీలనలు, త్రివ్రాతలు ఆనవరం-అవ్వతు దా-ఆవాయు?-ఉర్పు, 8-15 మనోరంజని

కడప

ఉ॥ 8-30 నెల్లూరి రంగనాయకశర్మ: గానం, మ॥ 12-40 చిత్రలహరి వా॥ 7-15 చీవి, తెలుగు-వివరణ-మూడవ పాఠం, నిర్వహణ: ఎం సిద్ధలింగారెడ్డి 8-05 అభిరుచి

మద్రాసు — ఎ

ఉ॥ 7-0 నూకల చినసత్యనారాయణ: గానం, 8-00 వాణి విన్యాసం- సంగీత రూపకం కూర్పు: టి ఆర్ పాపు పమర్పణ: కృపానంద వరియర్, మ॥ 1-31 విశాలాక్షి సూర్యనారాయణ: గానం సా॥ 6-10 లయవిన్యాసం: మధురై టి. శ్రీనివాసన్; మృదంగం: వి నాగరాజన్: కంజీరా: శిలకంఠరావు యస్వీంత్ అప్పై: ఉద్ధ: పాల్గాట్ ఎ ఎ సుందరం: మట: సుబ్బరాయ అర్ వి పక్కిరి స్వామి: మోరింగ: మద్రాస్ ఎ ఎ పక్కిరిస్వామి: తవిలి: 9-15 రవికి రంజని. 9-50 మూకం.

మద్రాసు — బి

ఉ॥ 8-10 భగ్నహృదయులు- పద్మ బాల్యం: నాటకి రచన: దాశరథి మ॥ 12-40 పాశ్చాత్య సంగీతం వా॥ 8 15 తరగతి గులాం అలీ ఖాన్: గానం. 10-0 పాశ్చాత్య సంగీతం

అఖిల భారత పాప్యులారిటీ పోటీ - ఎంట్రీ ఫీజు లేదు

తప్పక బహుమతి గెలుపొందగలరు

ఎహోయిమునకు 10 మొదట బహుమతి : 1 రాజదూత్ మోటార్ సైకిల్, మొత్తముగిలనమూడో రెండవబహుమతి: ఒకటి టేప్ రికార్డర్ లేక రేడియోగ్రాం మూడవ కనీ లేవన్ బహుమతి: అమెరికన్ జాన్లైట్/సిల్క్ ప్రింటెడ్ చీర ధర రు 140 శాం సంగం ఎంట్రీ ఫారమ్‌ను తిర్మానం భాయ్ మైసిది మాకార్యాలయమునకు మొత్తం మొదటగా చేరిన ఎంట్రీకి రు 101/- నగదు ప్రత్యేక బహుమతిగా ఇవ్వబడును. తిథి కాగితంపై తొమ్మిది గడులు తియోమిదిమూలి 7 ఏడు మండి 16 (ఎదిహేను) వరకుగల అంకెలను ఒకేసారి ఉపయోగించి గడులలో పలువుగా అడ్డముగా అయిమూలగా ఎటు కూడినా మొత్తం 8 వచ్చునట్లు అమర్చాలి బహుమతి గెలిచినవారు ఆయా బహుమతులకు పోస్టేజి ప్యాకింగ్ ఇన్సులు చెల్లించాలి ఎంట్రీలు హిందీ లేదా ఇంగ్లీషులలోనే ఎంపాలి పలితం కొరకు 45 పైసలు స్టాంపులు పంపాలి.

ముగింపు తేది 28-11-77 పలితం తేది 20-11-77

JAWALA SALES (AIV 33)
Post Box No 9403, Delhi 51.